


# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com

**అనంతపురం**
**శ్రీ సత్యసాయి**

మంగళవారం, 04 నవంబర్ 2025

పేజీలు 13




# స్టోర్‌లో విద్యుత్ లోగుట్టు!

- రోజువారీ వేళల్లో అక్రమ సంపాదన
- మితిమీరుతున్న స్టోర్స్ నిర్వాహకుని కాసుల దాహం

- నో సీసీ కెమెరాస్ ఉన్నత పర్యవేక్షణ నిల్
- నిఘా పెట్టి నిశిత పరిశీలన చేస్తే ఇంటి దొంగ అవుట్

**అనంతపురం టౌన్ మేజర్ న్యూస్**

ఇదంతా జరుగుతుంది ఎక్కడో కాదు..అనంతపురం జిల్లా విద్యుత్ శాఖ సర్కిల్ ఆఫీస్ స్టోర్ లోనే. అక్కడ ఒక్కొక్కరి ఆదాయం ఒక రోజుకి రూ,పదివేల రూపాయలు నుంచి 15 వేల వరకు కనీసం ఉంటుందన్నది కార్యాలయ విశ్వసనీయ వర్గాల సమాచారం. అక్కడ సీసీ కెమెరాస్ లేని కారణంతో వీళ్ళ ఆదాయం మూడు పువ్వుల ఆరుకాయలుగా వికసిస్తున్నదన్న ఆరోపణకు మరింత ఆజ్యం పోస్తుంది. ఈ స్టోర్ పైన సిఎండి ఆఫీస్ వారు దృష్టి కేంద్రీకరించి ఒక సంవత్సరం నుండి ఏం జరుగుతుందో ఆడిట్ రిపోర్ట్ తెప్పించుకుంటే నిజ నిజాలు వెలుగులోకి వస్తాయన్న సమాచారం. స్టోర్ లో ఉన్న సామాన్లు గల్లంత చేస్తున్న ఉద్యోగస్తులను సీఎండీ ఏమి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి. వెంటనే అక్కడ సీసీ కెమెరాలు బిగిస్తే సిఎండి డైరెక్టుగా చూడవచ్చనీ కార్యాలయ వర్గాల సమాచారం. దాదాపు రెండు సంవత్సరాలు నుంచి

మిగతా 3లో

**ఆ శాఖలోని ఆ స్టోర్స్ విభాగంలో అడిగేవారు లేరు, ప్రశ్నించేవారు అంతకన్నా లేరు, సరే తీరిగ్గా పరిశీలిద్దాం అన్న అక్కడ సిసి కెమెరాలు అసలు లేవు. ఇంకేముంది అక్కడ నిర్వాహకుడు ఆడిందే ఆట పాడిందే పాటగా అక్కడ తయారైంది. ఉన్నది లేనట్లుగా లేనిది ఉన్నట్లుగా స్టోర్‌లో ఉన్న విద్యుత్ సామాగ్రిని తనకు ఇష్టం వచ్చినట్లుగా పంపకాలు జరుగుతున్నారన్న బహిరంగ విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఏంటి ఆ శాఖ ఎవరు ఆ ఉద్యోగి అన్నది ఒక్కసారి ఆ వివరాలను పరిశీలిస్తే...**

## బాలల సంరక్షణ కేంద్రాలను తరచూ తనిఖీ చేయాలి

**సంరక్షణ కేంద్రాలన్నీ లైసెన్సు పొందాలి...**

**జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారాయణన్ శర్మ**



అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ : జిల్లాల ప్రస్తుతం ఉన్న బాలల సంరక్షణ కేంద్రాలను సంబంధిత శాఖ అధికారులు తనిఖీ చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణన్ శర్మ ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ లోని ఛాంబర్ లో బాలల సంరక్షణ కేంద్రాల జిల్లా స్థాయి సిఫారసు కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశం లో కమిటీ చైర్ పర్సన్ రాజ్యలక్ష్మి, ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ అధికారి అరుణ, జిల్లా రిజిస్టర్ భార్గవ్, వికలాంగుల సంక్షేమ శాఖ అధికారి అర్చన, డిపిఓ ఖలీల్, డిసిపిఓ మంజునాథ్ స్వచ్ఛంద సేవ సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ బాలల సంరక్షణ కేంద్రాలలో బాలలకు సక్రమంగా పౌష్టిక ఆహారం అందించాలని సంబంధిత శాఖ అధికారులకు ఆదేశించారు. అలాగే ఆరోగ్య రక్షణ మంచి వాతావరణం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోని 10 అర్హత కలిగిన చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూట్లకు సంబంధించి జిల్లాస్థాయి సిఫారసు కమిటీ ఆమోదచర్యలను తీర్మానించింది. గుంతకల్లు కేంద్రానికి సంబంధించి పూర్తిస్థాయిలో కేంద్రాన్ని తనిఖీ చేసి తగిన వివరాలతోతదుపరికార్యాచరణ సిద్ధం చేయాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. పిల్లల సంరక్షణ బాధ్యతల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని

మిగతా 3లో

## అవినీతి అధికారుల భరతం పడుతున్న ఏసీబీ సీఐ

**అనంతపురంలో అవినీతి అధికారులకు సింహస్వప్నం, ప్రజలకు స్ఫూర్తి!!**



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అవినీతి ఎక్కడ జరిగినా అది దేశానికి శత్రువని, నమ్మిన ఒక అధికారి ఇప్పుడు ఆ చెడు మాయను చెరిపేసే సాహసయాత్రలో ఉన్నాడు. ఆయనే అనంతపురం ఏసీబీ సర్కిల్ ఇన్స్పెక్టర్ హమీద్ ఖాన్. అవినీతి అధికారులపై కేసులు నమోదు చేయడం, కటకటాల్లోకి పంపించడం మాత్రమే కాదు,అవినీతి వివరాలు ఇచ్చిన సజ్జన పౌరులను స్వయంగా సత్కరించి ప్రజల్లో ధైర్యాన్ని నింపుతున్నారు ఈ నిజాయితీ అధికారి. "అవినీతి చెప్పండి. మేమున్నాం!" అనే సందేశాన్ని ఆయన తన పనితీరుతో ప్రజల్లో వ్యాప్తి చేస్తున్నారు. అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 10కి పైగా అవినీతి కేసులను రైడ్స్ ద్వారా చేధించిన హమీద్ ఖాన్, ఎక్కడ ఉన్నా సంచలనమే సృష్టిస్తున్నారు. ప్రభుత్వ యంత్రాంగంలో అవినీతి అధికారులకు సింహస్వప్నంగా మారిన ఈ ఏసీబీ సీఐ పేరు వింటేనే కొందరు అధికారుల కాళ్లు వణుకుతున్నాయంటే అతిశయోక్తి కాదు. రాజకీయ ఒత్తిళ్లు, పై అధికారుల ప్రెషర్లు, బాహ్య అడ్డంకులు, ఇవన్నీ ఎదురైనా "నా పని నా బాధ్యత" అన్న ధైర్యంతో నిబద్ధతతో ముందుకెళ్తున్నారు హమీద్ ఖాన్. తన విధి నిర్వహణలో ఎప్పుడూ

మిగతా 2లో



## 1,654.9 క్యూసెక్కులతో నిండుకుండలా బిటిపి ప్రాజెక్ట్

**బీటీపీ నుంచి వేదావతి హగరికి నీరు విడుదల**

గుమ్మఘట్ట, మేజర్ న్యూస్: రాయదుర్గం కళ్యాణదుర్గం నియోజకవర్గాలకు జలప్రదాయినిగా ఉన్న బైరవానితిప్ప ప్రాజెక్టు నిండుకుండలా తొణికిసలాడుతోంది. కర్ణాటకలోని వాణివిలాస్ డ్యాం నిండి మరువ పారుతుండడంతో బీటీ పీకి వరద నీరు వచ్చిచేరుతోంది. బీటీపీ ప్రాజె క్టులో నీటి నిల్వ సామర్థ్యం 1,655 అడుగులు కాగా, ప్రస్తుతం 1,654.9 అడుగులు నీరు ఉన్నట్లు జలవనరుల శాఖ ఏఈ హరీష్ తెలి పారు. ఇన్ఫ్లో 1700 క్యూసెక్కుల నీరు కాగా, అవుట్లో 2190 క్యూసెక్కుల నీటిని 6,7,8 గేట్లను అడుగు మేర ఎత్తి వేదావతి హగరికి వదులుతున్నట్లు ఆయన తెలిపారు.






## ప్రణాళిక బద్ధంగా ఏర్పాట్లను పూర్తి చేయాలి..

**జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్**

**పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నాం**

**జిల్లా ఎస్పీ సతీష్ కుమార్**

పుట్టపర్తి. మేజర్ న్యూస్: ప్రపంచానికి ఆధ్యాత్మిక శోభ చాటేలా శ్రీ సత్యసాయి శత జయంతి ఉత్సవాలను నిర్వహించాలని, ఎలాంటి లోటు పాట్లు లేకుండా ప్రణాళిక బద్ధంగా ఏర్పాట్లను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలో శ్రీ సత్యసాయి శత జయంతి ఉత్సవాల ఏర్పాట్లపై ఎస్పీ సతీష్ కుమార్ తో కలిసి జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 11న రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రుల బృందం పుట్టపర్తిలో శ్రీ సత్యసాయి శత జయంతి ఉత్సవాల నిర్వహణపై అధికారులతో సమావేశం నిర్వహిస్తారన్నారు.

మిగతా 2లో

## అవినీతి అధికారుల భరతం పడుతున్న ఏసీబీ సీఐ

» మొదటి పేజీ తరువాయి

రాజీ పడని ఈ అధికారి "డోంట్ కేర్" ధోరణితో వ్యవహరించడం ప్రజల్లో నమ్మకాన్ని పెంచుతోంది. మునుపు సివిల్ సీఐగా పనిచేసిన కాలంలో కూడా ఆయన అమాయకులకు న్యాయం చేస్తూ ప్రజల మనస్సుల్లో స్థానం సంపాదించారు. ఇప్పుడు ఏసీబీ విభాగంలో అవినీతి నిర్మూలనలో అగ్రగామిగా నిలుస్తున్నారు."హమీద్ ఖాన్ లాంటి అధికారులు ఉన్నంతవరకు న్యాయం మృతిపడదు" అని ప్రజలు చెప్పుకునే స్థాయికి ఆయన చేరుకున్నారు. ఆయన నిజాయితీ, ధైర్యం, సమర్పణ యువతకు స్ఫూర్తి. "నిజాయితీతో కూడిన సేవే నిజమైన దేశభక్తి" అనే సందేశాన్ని తన ప్రతి చర్యతో నిరూపిస్తున్నారు. సామాజిక స్పృహ అవినీతి లేని సమాజం సాధ్యమే, నిజాయితీని ధర్మంగా తీసుకున్న అధికారులు ఉన్నంతవరకు!! హమీద్ ఖాన్ లాంటి అధికారులు సమాజానికి వెలుగులు నింపే దీపాలు. "నిజాయితీ అణువుగా" అణువంతా నిజం ఉన్నా, దొంగతనం దాగలేదే.. ఒక ధైర్యం నిలిస్తే చాలు, సమాజం మారిపోదా? చీకటిని చీల్చిన దీపం, ఒక ముక్క వెలుగే కదా! హమీద్ ఖాన్ లాంటి మనసు, వేలమందికి దారిన చూపదా? అవినీతి అంటే వ్యాధి, నిజాయితీనే ఔషధం.భయం కాదు, భరోసా పంచే, ప్రజాధర్మం.. ప్రజాన్యాయం!! ఒకరి మంచితనం చాలు, చుట్టూ పది హృదయాలు మేల్కొంటాయి. మనసు మారితే రాజ్యం మారుతుంది, మాట కాదు ,ఆచరణే శక్తి! పదవులు పోతాయి, పేర్లు మిగులుతాయి, పనులు మాత్రమే గుర్తుండిపోతాయి. నిజం చెప్పే స్వరం బలహీనమని కాదు, అది దేశం నిలిపే మూలాధారం.**మార్పు సందేశం:** "అవినీతి లేని రేపు మన చేతుల్లోనే ఉంది.. ప్రతి ఒక్కరూ హమీద్ ఖాన్ లాంటి ధైర్యం కనబరిస్తే, మన సమాజం న్యాయం అనే సూర్యోదయాన్ని చూసే రోజు దూరం కాదు."

## విధి పట్ల నిబద్ధత, ప్రజల పట్ల మానవత...

### వన్ టౌన్ సిఐ వెంకటేశ్వర్లు 'మార్క్' కనిపిస్తోంది!

### 100 రోజుల్లోనే వన్ టౌన్ లో మార్పు గాలులు...

### అక్రమార్కులకు చెక్, ప్రజలకు నమ్మకం!!



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అనంతపురం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బాధ్యతలు స్వీకరించి వంద రోజులు కూడా గడవకముందే సిఐ వెంకటేశ్వర్లు తన ప్రత్యేక ముద్రను వేసుకున్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో చురుకుదనం, అక్రమ కార్యకలాపాలపై కఠిన వైఖరి, మానవతతో కూడిన విధి నిర్వహణ ఇవన్నీ ఆయనను ప్రజలకు దగ్గర చేశారు. అక్రమార్కులపై ఉక్కు పాదం వన్ టౌన్ పరిధిలో పేదలకు అందాల్సిన ప్రభుత్వ బియ్యాన్ని పక్కదారి పట్టించి అమ్ముతున్న ఐదుగురిపై బైండోవర్ కేసులు నమోదు చేసి, ఎన్నడూ లేని విధంగా గట్టి చర్యలు తీసుకున్నారు. అలాగే టీవీ టవర్ సమీపంలోని గంజాయి ముఠాను కూకట్వేలతో పట్టుకొని, వారి వద్ద నుండి సుమారు 10 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. అంతేకాదు, నోయిడా నుంచి గంజాయి చాక్లెట్లు విక్రయిస్తున్న యువకుడిని అదుపులోకి తీసుకొని, కొత్త రకం మత్తు పదార్థాల ముఠాను అరికట్టడంలో విజయవంతమయ్యారు. **పేకాట ముఠాలకు కౌన్సిలింగ్ పాఠం :** వన్ టౌన్ పరిధిలో పేకాట ఆడే వారిని కేవలం అరెస్టు చేయడం కాకుండా, సిఐ వెంకటేశ్వర్లు కౌన్సిలింగ్ ద్వారా మార్పు తీసుకొచ్చారు. ఇకపై పేకాట ఆడకూడదని వారిని బోధించి, చట్టం కంటే బలమైన మానసిక మార్పు కలిగించారు. ఇప్పుడు వన్ టౌన్ పరిధిలో పేకాట ఆడాలనే ఆలోచనకే వణుకు పుడుతోంది. **మానవతతో కూడిన విధి నిర్వహణ:** జిల్లా ఎస్పీ కార్యాలయం నుంచి వచ్చే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక లోని ప్రతి పిటీషన్‌ను చట్ట పరిధిలో విచారించి సమయానుసారంగా పరిష్కరించి, ప్రజలతో పాటు పై అధికారుల ప్రశంసలు అందుకుంటున్నారు. ఇంతటితో ఆగకుండా బుద్ధిమాల్యంతో తిరుగుతున్న బిచ్చగాళ్లను గుర్తించి, వారిని స్వచ్ఛంద సంస్థలకు అప్పగించడం ద్వారా తన మానవతను చాటుకున్నారు. **ప్రజల నమ్మకం పోలీసు వ్యవస్థ గౌరవం :**వన్ టౌన్ పరిధిలో సుమారు 19 వార్డులు, నగర జనాభాలో దాదాపు 40 శాతం మంది ప్రజలు నివసిస్తున్నారు. ఈ విస్తృత పరిధిలో సిఐ వెంకటేశ్వర్లు ప్రతి కాలనీ, ప్రతి వార్డులోకి వెళ్లి ప్రజల సమస్యలను నేరుగా విని పరిష్కారానికి కృషి చేస్తున్నారు. అహర్నిశలు తిరుగుతూ, విధి నిర్వహణలో అపారమైన చురుకుదనం ప్రదర్శిస్తూ, ఆయన ప్రజల మనసుల్లో నమ్మకం కలిగించారు. **ప్రజల నోట ఒక్క మాటే...** "వన్ టౌన్ సిఐ వెంకటేశ్వర్లు ఉన్నారంటే భద్రత గ్యారంటీ!" అక్రమార్కుల పాలిట భయపెట్టే పేరు... ప్రజల గుండెల్లో ధైర్యం నింపే సైనికుడు... సిఐ వెంకటేశ్వర్లు విధి పట్ల నిబద్ధతతో, ప్రజల పట్ల మానవతతో నడుస్తూ, "పోలీసు అంటే ప్రజల సేవకుడు" అనే అర్థాన్ని నిజం చేస్తున్నారు.

## ప్రణాళిక బద్ధంగా ఏర్పాట్లను పూర్తి చేయాలి..

» మొదటి పేజీ తరువాయి

ఆయా శాఖలు ఏ ఏ పనులు చేపట్టారు, వాటిని ఎప్పటిలోగా పూర్తి చేస్తారు, అదనంగా నిధులు ఏ మేరకు అవసరము, ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు, మానవ వనరులు, కంట్రోల్ రూమ్ ఏర్పాటు, భద్రతా చర్యలు, మౌలిక వసతులు కల్పన తదితరాలపై అధికారులకు స్పష్టత ఉండాలని, ప్రణాళిక మేరకు కార్యాచరణను అమలు చేయాలన్నారు. కదిరి, ధర్మవరం, హిందూపూర్ నుంచి కూడా పారిశుధ్య కార్మికులను తీసుకోవాలని సూచించారు.ఆర్అండ్బి చేపట్టిన సిసి రోడ్ల ప్రగతిపై సమీక్షించారు. ఈనెల 12లోగా అన్ని పనులు పూర్తి చేయాలని, అలాగే బారికేడింగ్, వివిఐపి మూమెంట్, వెస్టిగేటు ప్రదేశాలలో బార్కేడింగ్ ఉండాలన్నారు. . విద్యుత్ స్తంభాల ఏర్పాటుపై స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి లు పలు సూచనలు చేశారు. చిత్రావతి నదిలో నిర్వహించే తెప్పోత్సవానికి స్విమ్మర్లు, బోట్లు సిద్ధంగా ఉంచుకోవాలని, సూచించారు. సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర , మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా భక్తులు వస్తారని,పుట్టపర్తిని చాలా సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. పట్టణంలోని షాపులు కూడా పెయింటింగ్ చేసుకునేలా యజమానులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ సూర్యనారాయణ రెడ్డి, డిఆర్డిఏ పిడి నరసయ్య, ఎస్ఈ పిఆర్ మురళీమోహన్, డిపిఓ సమత, మున్సిపల్ కమిషనర్ క్రాంతి, పబ్లిక్ హెల్త్ నరసింహ, విద్యుత్ ఎస్ఇ సంపత్ కుమార్, డిఎంహెచ్ఓ ఫైరోజా బేగం, డిసిహెచ్ఎస్ మధుసూదన్, ఆర్అండ్ బి, ఫైర్, ఉద్యానవనం, వివిధ శాఖల జిల్లా అధికారులు సత్యసాయి ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.



## వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా మద్దతు కూడకడతాం

### మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** వేలాదిమంది పేదలకు వైద్యం, విద్య అందించాలన్న గొప్ప లక్ష్యంతో నిర్మించ తలపెట్టిన వైద్య కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడం దుర్మార్గపు చర్యగా, మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ నేతృత్వంలో వాటిని ప్రజా మద్దతు కూడగట్టి అడ్డుకుంటామని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. వైద్య కళాశాలల ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ సోమవారం ఉరవకొండలో వైకాపా ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వైకాపా హయంలో 17 వైద్య కళాశాలల నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు. దీనివల్ల 2,550 మెడికల్ సీట్లు అందుబాటులోకి వచ్చేవని, అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ కళాశాలన్నీ ప్రైవేటీకరణ చేయాలని చూస్తున్నారని, ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ నియోజకవర్గంలో 60 వేల మందితో, రాష్ట్రవ్యాప్తంగా కోటి మందితో సంతకాల సేకరణ చేపట్టనున్నామని చెప్పారు. ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేస్తే ఆసుపత్రుల నిర్వాహకులు విధించే చార్జీలను పేదలు భరించలేరని గుర్తు చేశారు. ప్రభుత్వం ఏడాదికి రూ.100కోట్లు ఖర్చు చేస్తే, ఐదేళ్లలో వైద్య కళాశాలలు అందుబాటులోకి వస్తాయన్నారు. అమరావతికి రూ.2 లక్షల కోట్లు ఖర్చు చేస్తామంటున్న చంద్రబాబు పేదలకు అవసరమైన మెడికల్ కళాశాలలకు నిధులు ఎందుకు ఖర్చు చేయలేక పోతున్నారో చెప్పాలని అన్నారు. వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ వంతు మద్దతు పలకాలని వై విశ్వేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు.

## సిండికేట్ నగర్‌లో యువతి మిస్సింగ్ !!

### రూరల్ సీఐ శేఖర్ ఆధ్వర్యంలో విచారణ!!

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్ పరిధిలో మిస్సింగ్ కేసు పోలీసులు నమోదు చేశారు. నగర శివారులోని సిండికేట్ నగర్‌కు చెందిన జోష్ణ (21) అనే యువతి ఆదివారం అర్ధరాత్రి ఇంటి నుండి బయటకు వెళ్లిన తర్వాత తిరిగి రాలేదు. తల్లిదండ్రులు పలుచోట్ల వెతికినా ఎక్కడా జాడ దొరకకపోవడంతో, తీవ్ర ఆందోళనకు గురై రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు.

## పొగాకు వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించిన రెవిన్యూ డివిజనల్ అధికారి



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** టొబాకొ ఫ్రీ యూత్ క్యాంపియన్ -3.ఓ జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమంలో భాగంగా కళ్యాణదుర్గం రెవెన్యూ డివిజన్ అధికారి వసంత్ బాబు ఆధ్వర్యంలో ఆర్డీవో ఆఫీస్ నందు పొగాకు వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా హాజరైన అన్ని శాఖల అధికారులతో ఆయన మాట్లాడుతూ బీడీ, సిగరెట్టు మరియు ఇతర పొగాకు సంబంధింత ఉత్పత్తుల యొక్క వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి ప్రజలలో అవగాహన పెంపొందించాలని కోరారు. వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రాం అధికారి రాజేష్ కుమార్ మాట్లాడుతూ ప్రజలందరూ మంచి ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలని పొగాకు, వాటి ఉత్పత్తులకు దూరంగా ఉంటూ క్యాన్సర్ వంటి భయానక వ్యాధులు రాకుండా నివారించుకోవాలన్నారు. పొగాకు వినియోగం వల్ల పర్యావరణ కాలుష్యం అవుతోందని మరియు మనిషి ఆయుష్షు కూడా క్షీణిస్తుంది కావున పొగాకు ఏ రూపంలో వాడినా అది మానవ జీవన ప్రమాణంపై ప్రభావం చూపిస్తుందని అన్నారు. అదేవి ధంగా ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల పరిధిలో ఉన్న దుకాణాలలో సిగరెట్, ఇతర పొగాకు ఉత్పత్తులను అమ్మకూడదని తెలియజేశారు. అతిక్రమించిన వారిపై చట్టం ప్రకారం చర్య తీసుకోవడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా నేటి యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడుతూ వాటిని విరివిగా వాడడం వలన అందులో ఉన్న నాలుగు వేల రకాల రసాయనాలు మనిషి యొక్క అవయవాలపై ప్రభావం చూపించి క ముఖ్యంగా నోరు, గొంతు, ఊపిరితిత్తుల క్యాన్సర్ కు కారణమవుతున్నాయని తెలిపారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన వారందరి చేత పొగాకు వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్, ఎంపీడీవో ధనుంజయ, ఈఓఆర్డి సూర్యనారాయణ, ఏపీ ట్రాన్స్ కో ఏడి జయకృష్ణ, ఆర్ అండ్ బి అధికారి ప్రసాద్, వ్యవసాయ శాఖ ఏడిఏ ఎల్లప్ప, ఐసిడిఎస్ సిడిపిఓలు ప్రసన్న లక్ష్మి, పద్మావతి, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ తిరుపాలయ్య, హెల్త్ అసిస్టెంట్లు జాన్సన్, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల మెడికల్ మాఫియా పై చర్యలు తీసుకోవాలి



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలో ఉన్న ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రి లో ఉన్న వైద్యులు, సిబ్బంది తీవ్ర నిర్లక్ష్యం గా ఉంటూ, ఆసుపత్రి కి వచ్చే రోగుల పట్ల యమభటులుగా వ్యవహరిస్తున్నా రు. విధులకు ఎప్పుడు వస్తారో, ఎప్పుడు వెళతారో కూడా తెలియని అయోమయం ఇక్కడికి వచ్చే రోగులలో ఉంటుంది.ఇక్కడి వైద్యులు, ప్రైవేట్ ఆస్పత్రులతో కుమ్మక్కై పెద్ద మెడికల్ మాఫియా గా తయారై కాసుల కక్కుర్తి తో రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. కళ్యాణదుర్గం చుట్టు పక్కల ఏవైనా రోడ్ ప్రమాదాలు జరిగి అంబులెన్స్ కోసం ఫోన్ చేస్తే, వాటిలో కూడా ప్రైవేట్ అంబులెన్స్ లతో కుమ్మక్కై సమయానికి ఉచిత అంబులెన్స్ లు పంపించకుండా కుట్రలు చేస్తున్నారు. కేవలం సమయానికి అంబులెన్స్ రాకపోవడం వలన మాత్రమే, రెండు రోజుల క్రితం గోళ్ళ గ్రామం దగ్గర పునీత్ రాజ్ అనే అబ్బాయి మరణించడం జరిగింది. ఇందులో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల మెడికల్ మాఫియా హస్తం ఉంది.ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యం, వారి మెడికల్ మాఫియా కుట్రలు, కుతంత్రాలపై విచారణ చేసి, శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కళ్యాణదుర్గం ఆర్ డి ఓ ని కలిసి వినతి పత్రం అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం సీపీఐ కార్యదర్శి గోపాల్, దళిత జన జాగృతి అధ్యక్షుడు ఆర్ కె రాజు, ఎమ్మార్పీఎస్, జిల్లా అధ్యక్షుడు సాకే గురుమూర్తి, గిరిజన సంఘం నేత తిప్పేస్వామి నాయక్, ఎస్సీ, ఎస్టీ, జె ఎ సి కళ్యాణదుర్గం ఇంచార్జి చెలిమప్ప, స్థానిక ప్రజాప్రతినిధి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## అనంతేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం శివ బాలయోగి మహారాజ ఆశ్రమం అనంతేశ్వర స్వామి దేవాలయంలో కార్తీకమాసం రెండవ సోమవారాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుగంధ ద్రవ్యాలతో గంగాభిషేకం, రజిత బిల్వపత్రాలు వివిధ రకాల పుష్పాలుతో స్వామికి అర్చన గావించారు. మహా మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ గావించారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు అరవింద్, ఉపాధ్యక్షులు దేవరాజ్, కార్యదర్శి మల్లికార్జున, కోశాధికారి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలికతో అసభ్య ప్రవర్తన!!

**నిందితుడికి ఐదు సంవత్సరాల జైలు శిక్ష, రూ.10 వేలు జరిమానా!!**

**పోక్సో చట్టం కింద అనంతపురం కోర్టు కఠిన తీర్పు!!**

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** మైనర్ బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన కేసులో అనంతపురం జిల్లా పోక్సో ప్రత్యేక న్యాయస్థానం గంభీర తీర్పు వెలువరించింది. ముదియం అమర్నాథ్ రెడ్డి (36), తాడిమర్రి మండలం మరువపల్లి గ్రామానికి చెందిన నిందితుడికి 5 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ.10,000 జరిమానా విధిస్తూ కోర్టు తీర్పు ప్రకటించింది. అంతేకాకుండా, బాధిత బాలికకు రూ.10,000 పరిహారం చెల్లించాలని గౌరవ న్యాయమూర్తి ఆదేశించారు. **కేసు నేపథ్యం!!** 2022 ఏప్రిల్ 18న రాత్రి సుమారు 2.30 గంటల సమయంలో హైదరాబాద్ నుండి అనంతపురం వస్తున్న ఓ ప్రైవేట్ బస్సులో ఈ దారుణం చోటుచేసుకుంది. ఐదేళ్ల మైనర్ బాలిక తన తల్లితో పాటు ప్రయాణిస్తున్న సమయంలో అదే బస్సులో ప్రయాణం చేస్తున్న నిందితుడు అమర్నాథ్ రెడ్డి బాలికతో అసభ్యంగా ప్రవర్తించాడు. విషయం గమనించిన బాలిక తల్లి వెంటనే నిందితుడిని మందలించి అనంతపురం చేరుకున్నాక మహిళా పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదు మేరకు మహిళా పోలీసు స్టేషన్‌లో Cr.No.69/2022, బ/ం 354(A) IPC, Sec 9(ఎ) r/w 10 of పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. అప్పటి మహిళా ఎస్సై సులోచన దర్యాప్తు చేపట్టి, సాక్ష్యాధారాలు సేకరించి అనంతపురం పోక్సో ట్రయల్ కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. కోర్టు తీర్పు వివరాలు!! గౌరవ అనంతపురం జిల్లా పోక్సో కోర్టు జడ్జి చిన్న బాబు, సాక్షులను విచారించి, సాక్ష్యాల ఆధారంగా నిందితుడిపై నేరం నిర్ధారించారు. దాంతో నిందితుడికి ఐదు సంవత్సరాల సాధారణ జైలు శిక్ష, రూ.10,000 జరిమానా విధించారు. అలాగే బాధితురాలికి రూ.10,000 పరిహారం చెల్లించాలని తీర్పు ఇచ్చారు. పోలీసు, **ప్రాసిక్యూషన్ కృషి!!** ఈ కేసు విచారణలో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎస్.లక్ష్మీనారాయణ గారు ప్రాసిక్యూషన్ తరపున వాదించారు. జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఆదేశాల మేరకు మహిళా డి.ఎస్.పి.ఎస్. మహబూబ్ బాషా, కోర్టు మానిటరింగ్ సిస్టమ్ సి.ఐ భాస్కర్ గౌడ్, లైజన్ ఆఫీసర్ శ్రీనివాసులు, కానిస్టేబుళ్లు నాగార్జున, రజాక్, కిరణ్ కుమార్ లు సాక్షులను సమయానికి కోర్టులో హాజరుపరిచి, నిందితుడికి శిక్ష పడేలా కీలక పాత్ర పోషించారు. **సామాజిక సందేశం:** పోక్సో చట్టం కింద ఇలాంటి కఠిన శిక్షలు సమాజానికి స్పష్టమైన హెచ్చరిక. మైనర్ బాలికలపై ఏ విధమైన లైంగిక వేధింపులు చేసినా తప్పించుకోవడం సాధ్యం కాదని ఈ తీర్పు మరోసారి రుజువు చేసింది. ఇలాంటి కేసులు వెలుగులోకి వచ్చినప్పుడు, బాధిత కుటుంబాలు ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయడం, చట్టాన్ని విశ్వసించడం సమాజ మార్పుకు పునాది అని అధికారులు పేర్కొన్నారు.

### బాలల సంరక్షణ కేంద్రాలను

# తరచూ తనిఖీ చేయాలి

» మొదటి పేజీ తరువాయి

ఎలాంటి సమస్యలు లేకుండా బాలల సంరక్షణ కొరకు అవసరమైన మేరకు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. ప్రస్తుతం జిల్లాలో చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ లైసెన్స్ కొరకు 11 మంది దరఖాస్తు చేసుకోగా ఇందులో ఈరోజు 10 మందికి ప్రొవిజన్ రిజిస్ట్రేషన్ ప్రభుత్వ నియమ నిబంధన మేరకు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. మిగిలిన గుంతకల్ చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్ కు సంబంధించి దరఖాస్తును పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎక్కడ కూడా కేంద్రాల నమోదు కాని పిల్లల సంరక్షణ కేంద్రాలు ఉండకూడదని జాయింట్ కలెక్టర్ హెచ్చరించారు. పిల్లల సంరక్షణలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించకూడదని పిల్లల సంక్షేమమే ధ్యేయంగా కేంద్రాల పనితీరు మంచి వాతావరణంలోకొనసాగించాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. కేంద్రాల పనితీరు పై ఫిర్యాదులు రాకూడదని ఆయా కేంద్రాల నిర్వాణ సరిగా లేదని ఫిర్యాదులు వస్తే వాటిని రద్దు చేస్తామని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు.

## పేకాట ఆడించే ఆర్గనైజర్‌ల బైండోవర్

**- సబ్ ఇన్స్పెక్టర్**



**కంబదూరు, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం డిఎస్పి రవిబాబు, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నీలకంఠేశ్వర్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని పేకాట నిర్వహించే ఆర్గనైజర్ లను పిలిపించి తహసీల్దార్ బాలకిషన్ దగ్గర ముగ్గురిని బైండోవర్ చేయడం జరిగింది. మండలంలో ఎవరైనా పేకాట మట్కా నిర్వహించిన, వాటిని ఆడిన తమ దృష్టికి వస్తే వారిపై రౌడీ షీటర్ ఓపెన్ చేస్తాము, అలాగే వాంటెడ్ గా ఈ అసాంఘిక కార్యకలాపాలలో పలుమార్లు పాల్గొన్నట్లయితే ఎవరైనా సరే వారి మీద పిడి యాక్ట్ కూడా ఓపెన్ చేస్తామని సబ్ ఇన్స్పెక్టర్ లోకేష్ కుమార్ తెలియజేశారు. మండలంలో ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో ఉండాలని ఎవరు కూడా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా అనవసరమైన గొడవలు చేసుకోకుండా ఎవరి పాపనులు వారు చేసుకుంటూ ప్రశాంతమైన వాతావరణంలో ఉండాలని మండల ప్రజలకు తెలియజేశారు.

## నూతన వధూ, వరులను ఆశీర్వదించిన ఆంధ్రప్రదేశ్ టీడీపీ ఉపాధ్యక్షులు

**ఉన్నం హనుమంతరాయ చౌదరి**



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీ పరిధిలో దొడగట్ట గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు నల్లబోతుల రామదాసు కుమారుడు దిలీప్ కుమార్, శిరీష వివాహానికి టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి వారి కుటుంబ సభ్యులు టీడీపీ నాయకులు, స్థానికులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## మట్టి రోడ్డు వేయండి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్ మండలం కురుగుంట గ్రామపంచాయతీలోని రమణ కొట్టాలుకు మట్టి రోడ్డు వేయాలని సోమవారం జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా అధికారులకు ఏపీ ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షులు యూ. రమణ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమణా మాట్లాడుతూ రమణ కొట్టాలు లో దాదాపు 350 కుటుంబాలు ఏళ్ల తరబడి నివాసం ఉంటున్నాయని, కాలనీకి విద్యుత్ సౌకర్యం, నీటి సరఫరా ఉందని, అయితే సరైన రోడ్డు లేక .. వర్షాలు వస్తే రోడ్డంతా గుంతల మయమై రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే మట్టి రోడ్డు వేయాలని అధికారులకు రమణ విజ్ఞప్తి చేశారు.

## ఐఐటి, నీట్ లాంగ్ టర్మ్ ఉచిత కోచింగ్ కు సంప్రదించండి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు.. ప్రభుత్వం.. విజయవాడలోని అంబేద్కర్ స్టడీ సర్కిల్ లో ఐఐటి, నీట్ కు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు ఉచితంగా లాంగ్ టర్మ్ కోచింగ్ తో భోజనం వసతి కల్పిస్తుందని అంబేద్కర్ గురుకుల పాఠశాలల ఉమ్మడి అనంతపురం జిల్లా సమన్వయ అధికారి కే. జయలక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థులు లాంగ్ టర్మ్ కోచింగ్ కు జిల్లా సమన్వయ అధికారి కార్యాలయంలో నేరుగా, ఫోన్ నెం. 99493 54106 కు సంప్రదించాలని ఆమె తెలిపారు.

## గుడి నుంచి వస్తుండగా బంగారం స్నాచింగ్!!

**ఆదర్శనగర్‌లో,వృద్ధురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్న రూరల్ సీఐ శేఖర్!!**

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అనంతపురం నగర శివారులోని ఆదర్శనగర్‌లో చైన్‌స్నాచింగ్ ఘటన కలకలం రేపింది. గుడికి వెళ్లి ఇంటికి తిరిగి వస్తుండగా 73 ఏళ్ల పద్మలత అనే వృద్ధురాలి మెడలోని బంగారు చైన్‌ను గుర్తు తెలియని వ్యక్తులు నడుచు కుంటు వచి లాక్కుని,ఎత్తుకెళ్లారు. సుమారు రెండు తులాల బంగారం విలువైన ఆ చైన్ దోపిడీకి గురైనట్లు సమాచారం. వృద్ధురాలి ఫిర్యాదు మేరకు అనంతపురం రూరల్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేసిన పోలీసులు, దొంగల జాడ కోసం గాలింపు చర్యలు ప్రారంభించారు. కేసును విచారిస్తున్న రూరల్ సీఐ శేఖర్ మాట్లాడుతూ, “నిందితులను గుర్తించి త్వరలోనే పట్టుకుంటాం. సీసీ కెమెరా ఫుటేజ్‌లను పరిశీలిస్తున్నాం” అని తెలిపారు.

## స్టోర్‌లో విద్యుత్ లోగుట్టు!

» మొదటి పేజీ తరువాయి

ఈ విధంగా జరుగుతున్న ఎవరు పట్టించుకోకుండా మౌనంగా ఎందుకు ఉన్నట్టు ఏమిటి ఆ రహస్యం. ఇందులోని ఇంటి దొంగలు ఎవరెవరు.. ఎవరెవరికి ఏ స్థాయిలో వాటాలు అందుతున్నాయి. అసలు స్టోర్ నుండి ఏ మేరకు సామాన్లు వెలుతున్నాయి అన్నది మేజర్ న్యూస్ మరో కథనంలో నిజ నిజాలు వెలుగులోకి తెచ్చే ప్రయత్నం చేస్తుంది.

## స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ బెలుగుప్ప మండల స్థాయి వాలీబాల్, ఖోఖో పోటీలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్ ఫెడరేషన్ మండల స్థాయి యు-14 వాలీబాల్ బాల, బాలికలు మరియు అండర్ -14 మరియు 17 కోకో బాల, బాలికల పోటీలు మరియు ఎంపికలు సోమవారం నిర్వహించారు. మండలంలోని 6 పాఠశాలలు పాల్గొన్నాయి. యు-14 వాలీబాల్ బాలుర విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నరసాపురం మొదటి స్థానం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బెలుగుప్ప రెండో స్థానం, యు-14 వాలీబాల్ బాలికల విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నరసాపురం మొదట స్థానం, కేజీబీవీ బెలుగుప్ప రెండవ స్థానం యు-14 కోకో బాలుర విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నరసాపురం ప్రథమ స్థానం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంకంపల్లి ద్వితీయ స్థానం, అండర్-14 కోకో బాలికల విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నరసాపురం ప్రథమ స్థానం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంకంపల్లి ద్వితీయ స్థానం. అండర్ 17 కోకో బాలుర విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నరసాపురం మొదటి స్థానం సాధించాయి. ఈ మండల స్థాయి టోర్నమెంట్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వాలీబాల్ యు-14 మరియు కోకో యు -14 మరియు 17బాల, బాలికల జట్లను ఎంపిక చేసి బెలుగుప్ప మండలం నుండి కళ్యాణదుర్గం డివిజనల్ లెవెల్ లో 4వ తేదీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చాపిరి నందు జరిగే అండర్ -14 మరియు 17 బాలికల కోకో మరియు 5వ తేదీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, యాటకల్లు నందు జరిగే యు-14 బాల, బాలికల వాలీబాల్ కళ్యాణదుర్గం డివిజనల్ లెవెల్ పోటీలలో పాల్గొంటారు. గెలుపొందిన మరియు డివిజనల్ లెవెల్ కు ఎంపికైన జట్లను ఎంఈఓ హరికృష్ణ, ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్ టిడిపి జిల్లా కార్యదర్శి, మల్లికార్జున కమిటీ చైర్మన్ రుద్రయ్య పిడిలు గోపాల్ రెడ్డి పద్మజ కోటప్ప, అనిత, రాఘవేంద్ర, ఉపాధ్యాయులు సరిత, గోవిందరెడ్డి, సంజీవ్ కుమార్ తదితరులు పాల్గొని గెలుపొందిన జట్లను అభినందించారు.

## టిడిపి నాయకులచే ఉన్నత పాఠశాల విద్యార్థులకు కీడా దుస్తుల వితరణ



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడాకారులకు, క్రీడా దుస్తులను టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఉపాధ్యక్షులు పెద్ద తిప్పయ్య ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చొరవతో రూ.7500లు విలువ చేసే క్రీడదుస్తులను ఇవ్వడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్, పిడి గోపాల్ రెడ్డి క్రీడా దుస్తుల టిడిపి నాయకుల అడగగా ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేరు మీద రూ.7,500లు విలువ గల 25జతలు క్రీడా దుస్తులను పాఠశాలకు బహుకరించారు. టిడిపి నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు క్రీడా దుస్తులు అవసరం ఉందని మా దృష్టికి తీసుకురాగా పయ్యావుల కేశవ్ చొరవతో క్రీడా దుస్తుల ఇవ్వడం జరిగిందన్నారు. బెలుగుప్ప పాఠశాల విద్యార్థులు క్రీడలలో రాణిస్తే వారికి ఎంతవరకైనా సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ హరికృష్ణ, కమిటీ చైర్మన్ రుద్రన్న తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థి దశలోనే

# సేవాభావాన్ని అలవర్చుకోవాలి

**ప్రోగ్రాం ఆఫీసర్ మణికంఠ**



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** ప్రతి విద్యార్థి విద్యార్థి దశ నుండి సేవా భావాన్ని అలవర్చుకోవాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మణికంఠ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ఋషి డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఐదు రోజులపాటు ఎన్ఎస్ఎస్ క్యాంప్ కార్యక్రమాన్ని మండల పరిధిలోని బసాపురం గ్రామంలో ఏర్పాటు చేశారు. అందులో భాగంగా మూడవ రోజు సోమవారం ప్రధాన రహదారుల ఇరువైపులా అపరిశుభ్రంగా ఉన్న కాలువలను శుభ్రంచేసి గుంతలను పూడ్చి వేశారు. అనంతరం అంగన్వాడీ, పశు వైద్యశాల సమీపంలో అపరిశుభ్రతను తొలగించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మణికంఠ మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి జీవితంలో సేవాభావం చాలా అవసరమని ఆసేవాభావాన్ని విద్యార్థి దశ నుండి అలవర్చుకోవాలన్నారు. ప్రతి విద్యార్థికి విద్యతోపాటు ఆటలు, సమాజసేవ ఎంతో అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది నరేష్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# లేపాక్షిలో ప్రత్యేక పూజలు

## ప్రతి సోమవారం విశేష పూజలు నిర్వహిస్తాం.

## చైర్మన్ కరణం రమానందన్.



లేపాక్షి మేజర్ న్యూస్ : ప్రసిద్ధి చెందిన లేపాక్షి వీరభద్ర, దుర్గాదేవి ఆలయంలో వెలసిన పాపనాశశ్వర స్వామికి సోమవారం చైర్మన్ కరణం రమానందన్ ఆధ్వర్యంలో విశేష పూజలు జరిగాయి. కార్తీక మాసాన్ని పురస్కరించుకుని సోమవారం పాపనాశేశ్వర స్వామికి అర్చకులు శ్రీనివాస్, లక్ష్మీ నరసింహశర్మ లు అభిషేకార్చనలు నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పుష్పాలతో అందంగా తీర్చిదిద్ది ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి నర్సింహామూర్తి, లేపాక్షి ఎస్ఐ నరేంద్ర తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో వెలసిన పంచలింగాలకు పంచామృతాభిషేకార్చనలు నిర్వహించి విశేష పూజలు నిర్వహించారు. వీరభద్ర స్వామి, దుర్గాదేవి లకు ప్రత్యేక అలంకరణ కావించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందన్ మాట్లాడుతూ, కార్తీక మాసంలో ఆలయానికి విచ్చేసే భక్తులకు స్వామివార్ల దర్శనాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. కార్తీక మాసంలో నాలుగో సోమవారం రోజున స్వామివార్లకు విశేష పూజలు నిర్వహించి ప్రత్యేక అలంకరణలు చేయడం జరుగుతుందన్నారు. భక్తులకు భారీ ఎత్తున ప్రసాద వినియోగం చేస్తామన్నారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ సహాయకులు మల్లికార్జున, పురావస్తు శాఖ సహాయకులు రాము, దుర్గా నాని తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూల్ బస్సులు నిబంధనలు పాటించాలి

## - ఉల్లంఘిస్తే కఠిన చర్యలు - ఎం.వి.ఐ- 1 శ్రీనివాసులు



తాడిపత్రి, మేజర్ న్యూస్: ప్రైవేట్ స్కూల్ బస్సులు నిబంధనలు పాటించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు అన్నారు. పట్టణంలోని ఆర్టీవో కార్యాలయంలో సోమవారం ప్రైవేట్ స్కూల్ యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.వి.ఐ మాట్లాడుతూ ప్రైవేట్ స్కూల్ బస్సులకు సంబంధిత ఫిట్నెస్,పర్మినెంట్, రిజిస్ట్రేషన్, టాక్స్,డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. అలాగే ఎమర్జెన్సీ ఎగ్జిట్ వద్ద ఇటువంటి రవాణా వస్తువులు అడ్డు లేకుండా ఉంచాలని అన్నారు. రాత్రిపూట ప్రయాణించే సమయంలో ఎమర్జెన్సీ ఎగ్జిట్ బోర్డు కనిపించేలా ఏర్పాటు చేయాలని తెలిపారు. ముఖ్యంగా అగ్ని ప్రమాదం సంభవించు సమయంలో నియంత్రణ కోసం అగ్నిమాపక పరికరాలు వాడాలని అన్నారు.బస్సు నడిపే డ్రైవర్లు హెవీ మోటార్ వెహికల్ లైసెన్స్ తో అనుభవం కలిగిన డ్రైవర్లు మాత్రమే నియమించుకోవాలని తెలిపారు.అలాగే బ్రేక్, టైర్ భద్రత పై ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలి. విద్యార్థులు స్కూల్ బస్సుల్లో ప్రయాణించేటప్పుడు డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అలాగే విద్యార్థులు బస్సు ఎక్కి దిగు సమయాల్లో అసిస్టెంట్ గమనిస్తూ ఉండాలని స్కూల్ బస్సు యజమానులకు సూచించారు. ఈనెల 10 లోపు స్కూల్ బస్సులన్నీ సక్రమంగా సరి చేసుకోవాలని, గడువు తర్వాత తనిఖీల్లో బస్సుల్లో లోపాలు కనిపిస్తే సీజ్ చేస్తామని హెచ్చరించారు. విద్యార్థుల భద్రత పట్ల ప్రయాణించే బస్సుల నిర్లక్ష్యం వహిస్తే బస్సులు సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎం.వి.ఐ-2 రాజగోపాల్, స్కూల్ బస్సుల యజమానులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ పరిధిలో సమస్యలను వివరించిన వినియోగదారులు

**ఏపిఎస్పిడిసిఎల్ డయల్ యువర్ సిఎండి కార్యక్రమానికి శ్రీకారం**

**విద్యుత్ సమస్యలను వివరించిన 87 మంది వినియోగదారులు**

**సమస్యల సత్వర పరిష్కారానికి నోడల్ ఆఫీసర్ల నియామకం**

**ఏపిఎస్పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి వెల్లడి**



అనంతపురం టౌన్ మేజర్ న్యూస్ : విద్యుత్ వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపిఎస్పిడిసిఎల్) వినూత్నంగా డయల్ యువర్ సిఎండి కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రతి సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు తిరుపతి కార్పొరేట్ కార్యాలయంలో నిర్వహించే ఈ మొట్టమొదటి కార్యక్రమాన్ని సంస్థ చైర్మన్ &మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల నుంచి 87 మంది వినియోగదారులు తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకువచ్చారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మంజూరు, గృహాలపై వెళ్ళే విద్యుత్ లైన్లు, పాఠశాల ప్రాంగణంలో వున్న విద్యుత్ లైన్ల మార్పు, కాలిపోయిన/చోరీకి గురైన ట్రాన్స్ ఫార్మర్లను మార్చడంలో జాప్యం, లో-ఓల్టేజ్ సమస్యతో విద్యుత్ పరికరాలు కాలిపోవడం, ట్రాన్స్ ఫార్మర్ల సామర్థ్యాన్ని పెంచడం, విద్యుత్ లైన్లు/స్తంభాల మార్పిడి, కాలిపోయిన మీటర్ ను మార్చడం, విద్యుత్ లైన్లకు దగ్గరగా చెట్ల కొమ్మలు వుండడం, ఇనుప విద్యుత్ స్తంభాల మార్పు, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తదితర సమస్యలు వీటిలో వున్నాయి. ఈ సమస్యలపై వారికి సిఎండి శివశంకర్ లోతేటి సమాధానమిస్తూ సంస్థ పరిధిలో వినియోగదారుల సమస్యలను స్వయంగా తెలుసుకోవాలనే ధ్యేయంతోనే కార్పొరేట్ కార్యాలయంలో మొట్టమొదటగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. వినియోగదారుల సమస్యలను ఆయా ప్రాంతాల్లో సాంకేతిక అంశాలను పరిగణలోనికి తీసుకుని సత్వరం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నా రు. సంస్థ పరిధిలోని 9 జిల్లాల్లో ప్రతి జిల్లాకు ఒక చీఫ్ జనరల్ మేనేజర్/జనరల్ మేనేజర్ స్థాయి అధికారిని నోడల్ ఆఫీసర్ గా నియమించినట్లు తెలిపారు. నోడల్ ఆఫీసర్లు ఆయా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్ళి, అవి పరిష్కారం అయ్యేంత వరకు స్వయంగా పర్యవేక్షిస్తారని తెలిపారు. ఈ ప్రక్రియ ద్వారా ఆయా ప్రాంత జెఎల్ఎం నుంచి సూపరింటెండింగ్ ఇంజనీర్ స్థాయి అధికారుల వరకు పనితీరు మరింత మెరుగవుతుందని, తద్వారా సమస్యలను సత్వరం పరిష్కరించవచ్చని వివరించారు. క్షేత్రస్థాయిలో దీర్ఘకాలిక విద్యుత్ సమస్యలను ఈ కార్యక్రమం ద్వారా తమ దృష్టికి తీసుకువచ్చినట్లయితే, సాధ్యాసాధ్యాలను పరిశీలించి, వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించేందుకు చర్యలు చేపడుతామన్నారు. వినియోగదారుల సమస్యలను పరిష్కరించడంలో అధికారులు, సిబ్బంది అలసత్వం వహిస్తే సంబంధిత అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం ద్వారానే కాకుండా వినియోగదారులు విద్యుత్ శాఖ టోల్ ఫ్రీ నంబర్లు: 1912 లేదా 1800 425 155333కు కాల్ చేయడం లేదా వాట్సాప్ నంబరు: 91333 31912కు చాట్ చేయడం ద్వారా కూడా విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి, పరిష్కరించుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ &ఐటి) పి. అయూబ్ ఖాన్, డైరెక్టర్ (టెక్నికల్ &హెచ్ఆర్ డి) కె. గురవయ్య, డైరెక్టర్/ ఫైనాన్స్ (ఎఫ్ఏసి) కె. రామమోహన్ రావు, చీఫ్ జనరల్ మేనేజర్లు పి. హెచ్. జానకిరామ్, జె. రమణా దేవి, కె. ఆదిశేషయ్య, యం. ఉమాపతి, యం. మురళీ కుమార్, జనరల్ మేనేజర్లు సి. హెచ్. రామచంద్రరావు, జి. చక్రపాణి, డి. సురేంద్ర రావు, పి. భాస్కర్ రెడ్డి, డి. జగదీష్, తిరుపతి సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ వి. చంద్ర శేఖర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాకు చేరిన 603 మెట్రిక్ టన్నుల యూరియా



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : స్పిక్ కంపెనీ చెందిన 603 మెట్రిక్ టన్నుల యూరియా సోమవారం జిల్లాకు చేరినట్లు వ్యవసాయ శాఖ అనంతపురము డివిజన్ సహాయ సంచాలకులు జీఎం అల్తాఫ్ అలీఖాన్ తెలిపారు. నగర శివారులో రైల్వే వేగన్లకు చేరిన యూరియాను ఆయన పరిశీలించారు. జిల్లాకు చేరిన 603 మెట్రిక్ టన్నుల యూరిలో మార్క్‌ఫెడ్‌కు 299.97మెట్రిక్ టన్నులు, ప్రైవేట్ డీలర్లకు 299.97 మెట్రిక్ టన్నులు, సత్యసాయి జిల్లాకు 141.885 మెట్రిక్ టన్నులను జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదేశాలకు మేరకు పంపిణీ చేయనున్నట్లు సహాయ సంచాలకులు జీఎం అల్తాఫ్ ఆలీ ఖాన్ తెలిపారు.

# ప్రతి ఇంట స్వదేశీ వస్తువులనే వినియోగించేలా చర్యలు తీసుకుందాం: బిజేపీ



శింగనమల, మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం ఆత్మనిర్భర్ భారత్ అనే నినాదంతో దేశ ప్రజల్లో స్వదేశీ భావనను పెంపొందించేందుకు ప్రతి ఇంట స్వదేశీ ఇంటింట స్వదేశీ కార్యక్రమంలో భాగంగా జిల్లా బిజేపీ జనరల్ సెక్రెటరీ ఆంజనేయులు శింగనమల మండలంలో పర్యటించారు.ప్రజల వద్దకు ఇంటింటికి వెళ్లి స్వదేశీ వస్తువులను వాడాలని, భారతీయ ఉత్పత్తులను ప్రోత్సహించాలని ఆహ్వానించారు.బిజేపీ పార్టీని మండల స్థాయిలో మరింత బలపడి అభివృద్ధి దిశగా తీసుకెళ్లే విధానాలపై మండల కమిటీతో సమావేశం నిర్వహించి సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు బొమ్మన ఓబిరెడ్డి,అంజనేయ రెడ్డి, రవిరాజు,శ్రీనివాసులు,బిజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువతి కనబడటం లేదని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బూదవర్తి గ్రామానికి చెందిన యువతి రెండు రోజులుగా కనబడటం లేదని యువతి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది, తల్లి ఫిర్యాదు మేరకు ట్రైనింగ్ ఎస్సై మహేష్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# మహిళా క్రికెట్ విభాగంలో వరల్డ్ కప్ సాధించడం సంతోషకరం....

## - కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి



తాడిపత్రి, మేజర్ న్యూస్: మహిళా క్రికెట్ విభాగంలో వరల్డ్ కప్ సాధించడం ఎంతో సంతోషకరంగా ఉందని ఎమ్మెల్యే జేసీఅస్మిత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం పట్టణంలోని గాంధీ సర్కిల్లో మహిళా క్రికెటర్స్ జట్టుకు అభినందనలు తెలుపుతూ కేక్ కటింగ్ జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే జేసీ మాట్లాడుతూ ముంబై వేదికగా సౌత్ ఆఫ్రికా తో టీమిండియా చరిత్ర సృష్టించింది అన్నారు.అత్యంత ఆసక్తిగా జరిగిన మహిళా ప్రపంచకప్ ఫైనల్లో ఎన్నో ఏళ్ల నిరీక్షణకు ఫలితం తగ్గిందన్నారు. వరల్డ్ కప్ సాధించిన సందర్భంగా మహిళలను ప్రోత్సహించేందుకు జనవరి నెలలో తాడిపత్రి నియోజకవర్గం వ్యాప్తంగా టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళలు టోర్నమెంట్ పోటీల్లో పాల్గొనడానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్, మున్సిపల్ వైస్ చైర్మన్లు, టిడిపి కౌన్సిలర్లు, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పార్నపల్లి చిత్రావతి రిజర్వాయర్లో జలహారతి

## పాల్గొన్న తుంగభద్ర హై లెవెల్ కెనాల్ చైర్మన్ మా రెడ్డి జోగి రెడ్డి



తాడిమర్రి మేజర్ న్యూస్ : లింగాల మండలం పార్లపల్లిలోని చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లో సోమవారం జలహారతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో తుంగభద్ర ప్రాజెక్ట్ హై లెవెల్ కెనాల్ చైర్మన్ మా రెడ్డి జోగి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రాంతంలోని రైతులకు నీటి కొరత లేకుండా చూడడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ప్రతి నీటి బిందువును సద్వినియోగం చేసుకునే దిశగా చర్యలు కొనసాగుతున్నాయి" అని తెలిపారు. కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు, లింగాల మండల టిడిపి అధ్యక్షులు యమ్మనూరు విశ్వనాథరెడ్డి గారు, నీటి సంఘం అధ్యక్షులు దేవి రెడ్డి గురివిరెడ్డి రెడ్డి గారు, నియోజకవర్గ నీటి సంఘం అధ్యక్షులు, చిన్న కుదాల సింగిల్ విండో చైర్మన్ మాధవ రెడ్డి గారు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. జలహారతి కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినందుకు చైర్మన్ జోగి రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



## నీలకంఠాపురంలో ప్రారంభమైన ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి..

**మడకశిర మేజర్ న్యూస్:** సత్య సాయి జిల్లా మడకశిర మండలం నీలకంఠాపురం గ్రామం లో ఎల్వి ప్రసాద్,ఐ ఇన్స్టిట్యూట్ సంస్థ శాంతా జయరాం కంటి ఆసుపత్రిని,సోమవారం ఉదయం ప్రారంభించబడింది.ఈ ప్రారంభోత్సవానికి పెద్ద ఎత్తున ప్రముఖులు ప్రజలు హాజరయ్యారు.ఈ ఆసుపత్రి నీలకంఠాపురం రఘువీరారెడ్డి,కుటుంబ సభ్యుల సహకారంతో నిర్మించబడింది.ఆసుపత్రి లో కంటి సంబంధ పరీక్షలు,ఆపరేషన్లు నిర్వహిస్తారు.ఈ సందర్భంగా..ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి చైర్మన్,జి,ఎన్,రావ్,మాట్లాడుతూ..ఆసుపత్రి ద్వారా ప్రజలకు అత్యాధునిక మరియు నాణ్యమైన కంటి వైద్య సేవలు అందించడమే ఆసుపత్రి లక్ష్యమని మరియు సమాజంలోని అన్ని వర్గాలకు సమర్ధవంతమైన సమానమైన సేవలను అందిస్తామని చైర్మన్,జి.ఎన్, రావు,తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి నీలకంఠాపురం రఘువీరారెడ్డి తో పాటు ప్రముఖులు.ముఖ్య అతిథులు చైర్మన్, జి,ఎన్,రావ్,,వైస్,చైర్మన్,డాక్టర్,రాజీవ్ రెడ్డి, డాక్టర్ తార ప్రసాద్,డాక్టర్ రోహిత్ కన్నా, మాజీ ఎంపీ కేవీపీ,రామచంద్రారావు.మాజీ పిసిసి,గిడుగు రుద్రరాజు.కొప్పల రాజు నర్సాగౌడ్,మాజీ ఎమ్మెల్యే,వైటి,ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పలమనేరు తిప్పేస్వామి, మాజీ ఎమ్మెల్యే సుధాకర్,మాజీ ఎమ్మెల్యే ఈరన్న,మాజీ ఎంపీ,రంగయ్య,తదితరులు పాల్గొన్నారు.



## హెచ్ఐవి బాధితులకు ఫ్రెండ్స్ ట్రస్ట్ భరోసా

**తలుపుల, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వ్యాప్తంగా ఉన్న 25 మంది హెచ్ఐవి బాధితులకు రూలర్ డెవలప్మెంట్ ఫ్రెండ్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం నిత్య వసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ట్రస్ట్ ఫౌండర్ మన్సూర్ మాట్లాడుతూ హెచ్ఐవి మీకు తెలియని పొరపాటు వలన వ్యాధి సోకిందని కాబట్టి అధైర్య పడకుండా మంచి పౌష్టికాహారం అలాగే మందులు తీసుకుంటూ వ్యాధి నిరోధక శక్తిని పెంచు కోవాలని సూచిస్తూ.. ఫ్రెండ్స్ ట్రస్ట్ ఎప్పుడు మీకు తోడుగా ఉంటూ సహకారాలు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జన జాగృతి ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాసులు , ప్యారి, తలుపుల వైద్య అధికారి లక్ష్మీ నరసయ్య , హెచ్ఐవి వ్యాధిగ్రస్తులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన పెన్షన్ అందజేత

**లేపాక్షి మేజర్ న్యూస్:** మండల పరిధిలోగల కోడిపల్లి గ్రామంలో నూతన పెన్షన్ ను టిడిపి నాయకుల ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ వ్యాప్తంగా భర్త మృతి చెంది భార్యకు పెన్షన్ ఒకరికి మంజూరు అయిందని ఇంకా ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గంగాధర్, మాజీ సర్పంచ్ జయ కృష్ణారెడ్డి, నాగరాజు, రాజశేఖర్ రెడ్డి, హరి ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి, డిజిటల్ అసిస్టెంట్ పాల్గొనడం జరిగింది.

# ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన ప్రజలలో నమ్మకాన్ని పెంచింది

- త్వరలో కదిరి పర్యటనకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రాక
- ఏ డీజే కోర్టు ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి హామీపై ధన్యవాదాలు
- వరల్డ్ కప్ గెలిచిన భారత మహిళా జట్టుకు అభినందనలు
- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్



**కదిరి, మేజర్ న్యూస్:** ఈనెల 1న తలుపుల మండలం పెద్దన్నవారిపల్లి గ్రామంలో పేదల సేవలో ప్రజావేదిక కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరు కావడంపై తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు ప్రజల్లో కూడా ఒక నమ్మకాన్ని పెంచినట్లు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహం నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన సందర్భంగా జిల్లా అధికార యంత్రాంగం మొత్తం బాధ్యత తీసుకొని మాతో సమన్వయం చేసుకుంటూ పూర్తిస్థాయి విజయవంతం చేసిన అధికార యంత్రాంగానికి, ఎన్ డి ఏ కూటమి నాయకులకు, కార్యకర్తలకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అభివృద్ధి సంక్షేమాన్ని రెండు కళ్ళు గా నడిపిస్తున్నారని, ముఖ్యమంత్రి గా చంద్రబాబు ఉండడం రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టం అన్నారు. త్వరలోనే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కదిరి పర్యటన ఉంటుందని, అందుకు సంబంధించిన పర్యటన వివరాలను కూడా త్వరలోనే తెలియజేస్తామన్నారు. కదిరి నియోజకవర్గానికి సీఎం, ఉప ముఖ్యమంత్రి పర్యటన వల్ల ఈ ప్రాంతానికి మంచి జరుగుతుందన్నారు. అలాగే కదిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయం, తిరు వీధులు, ఇక్బాల్ సర్కిల్ రోడ్డు స్టెన్టింగ్ రోడ్డు వైన్డింగ్ కోసం అడిగినట్లు పేర్కొన్నారు. ఇందు కోసం పుర ప్రముఖులతో మాట్లాడి వారి ఆలోచనలు పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. 2013 ల్యాండ్ అక్విజేషన్ యాక్ట్ ,లేదంటే వాళ్ళకి ఏదైనా ఆల్టర్నేట్ ల్యాండ్స్ ఇవ్వడమా,ఏదో ఒక మోడల్ నీ అందరినీ కాన్సెసెస్ తీసుకొని అందరి అభిప్రాయాన్ని ఏకాభిప్రాయాన్ని తీసుకొని ముందుకు పోయే ఆలోచనతోనే పోతున్నాం. అలాగే కదిరి పట్టణంలో ఏ డీజే కోర్టు ఏర్పాటు ఇస్తామని, మైనార్టీ రెసిడెంట్ సెల్ స్కూల్, మైనార్టీ పాలిటెక్నిక్ కళాశాల, అసంపూర్తిగా మిగిలిపోయిన పరిస్థితిలో నుంచి దానిని పూర్తి చేస్తున్నామని, అందుకు నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు, మంత్రి నారా లోకేష్ కు కదిరి నియోజకవర్గ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజే స్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆదివారం జరిగిన మ్యాచ్ నందు భారత మహిళా క్రికెట్ జట్టు వరల్డ్ కప్ గెలుపొందడంపై మహిళా జట్టుకు ఎమ్మెల్యే కందికుంట అభినందనలు తెలియజేశారు.

# హిందూపురంలో రాణి ఝాన్సీ లక్ష్మీబాయి ఆత్మరక్షణ శిక్షణ ప్రారంభం

### విద్యార్థినిలలో ఆత్మవిశ్వాసం పెంపొందించుకునే కార్యక్రమం - రెండు నెలల పాటు ప్రత్యేక శిక్షణ




**హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో రాణి ఝాన్సీ లక్ష్మీబాయి ఆత్మరక్షణ శిక్షణ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమం ద్వారా మహిళా విద్యార్థినిలకు స్వీయ రక్షణ, మానసిక ధైర్యం, శారీరక దృఢత్వం కల్పించడమే లక్ష్యంగా జిల్లా విద్యాశాఖ చర్యలు చేపట్టింది.హిందూపురం పట్టణంలోని అజీజియా ఉన్నత పాఠశాలలో ఈ శిక్షణా కార్యక్రమానికి గంగప్ప, మండల విద్యాధికారి ప్రధాన అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినులు మార్షల్ ఆర్ట్స్ ద్వారా మానసిక ఉల్లాసాన్ని పొందుతారని, శారీరక దృఢత్వం పెంపొందుతుందని, ఆత్మరక్షణ పాఠాలు వారికి జీవితంలో ఎంతో దోహదం చేస్తాయని పేర్కొన్నారు. విద్యాపరంగా మాత్రమే కాకుండా, సామాజిక దృక్కోణంలో కూడా ఈ శిక్షణ ఎంతో విలువైనదని ఆయన అన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సామ్రాజ్యం మాట్లాడుతూ విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఫిజికల్ డైరెక్టర్ ఆధ్వర్యంలో విద్యార్థినుల శారీరక ప్రాక్టికల్ శిక్షణ కార్యక్రమం కొనసాగనుంది.రూపేష్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ శిక్షణకు మాస్టర్ రఫీక్ అహ్మద్, గంగాధర్ ప్రధాన శిక్షకులుగా వ్యవహరిస్తున్నారు. ఈ ఆత్మరక్షణ పాఠాలు రెండు నెలల పాటు నిరంతరంగా సాగనున్నాయి. హిందూపురం మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, మున్సిపల్ పాఠశాలల్లో ఈ కార్యక్రమం అమలులోకి రానుంది.ఈ సందర్భంగా విద్యార్థినులు స్ఫూర్తిదాయకంగా పాల్గొని ఆత్మరక్షణ ప్రదర్శనలు ఇచ్చి కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా భవిష్యత్తులో మరికొన్ని పాఠశాలల్లో కూడా ఆత్మరక్షణ పాఠాలను తప్పనిసరి విద్య ప్రణాళికలో భాగంగా చేర్చే ప్రయత్నం జరుగుతోంది.ఈ సందర్భంగా ఆత్మరక్షణ శిక్షణను పొందుతున్న విద్యార్థినులు తమ అనుభవాలను పంచుకుంటూ మహిళా భద్రతకు, వ్యక్తిగత ధైర్యానికి ఇది మరొక మైలురాయి అవుతుందని పేర్కొన్నారు.

# పిన్నదర్రిలో అంగరంగ వైభవంగా భోగేశ్వర స్వామి జీర్ణోద్ధారణ మహోత్సవం



**తాడిమర్రి మేజర్ న్యూస్ :** మండలలోని పిన్నదరి గ్రామంలో గత రెండు రోజులుగా భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్న భోగేశ్వర స్వామి జీర్ణోద్ధారణ, కలశాభిషేక మహోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా ముగిసింది. కార్యక్రమం ప్రారంభంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అలంకారాలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం బ్రహ్మ ముహూర్తంలో ప్రాణ ప్రతిష్ఠాపన, ధ్వజస్తంభ ప్రతిష్ఠ, నేత్రమిలన , కలశ సాన్నిధ్య హోమములు, కలశాభిషేకం, కుంబాభిషేకం, శివపార్వతుల కళ్యాణం ఘనంగా జరిగాయి. సాయంత్రం మహా మంగళహారతి, తీర్థప్రసాదాలు మరియు నారాయణ సేవ నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించి తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది.ఉత్సవాల భాగంగా ఉదయం 10 గంటల నుండి బండలాగుడు పోటీలు కూడా ఉత్సాహంగా జరిగాయి. ఇందులో మొత్తం తొమ్మిది జట్లు పాల్గొన్నాయి. విజేతల వివరాలు ఇలా ఉన్నాయి: మొదటి బహుమతి (?50,000) ం తోపుదుర్తి చెన్నప్ప కాడలు , రెండో బహుమతి (?40,000) ం కారులదిన్నె రామాంజనేయులు , మూడో బహుమతి (?30,000) ం సిద్దేశ్వర రెడ్డి, బళ్లారి , నాలుగో బహుమతి (?20,000) ం తోట తిరుపాలరెడ్డి, ఒంగోలు , ఐదో బహుమతి (?10,000) ం పుట్లూరు పునీత్ రెడ్డి , ఆరవ బహుమతి (?5,000) ం షారుఖ్ ఖాన్, గార్లదిన్నె ఏడవ బహుమతి ం గుత్తి ఎర్రన్న, పామిడి విజేతలకు గ్రామ పెద్దలు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ జీర్ణోద్ధారణ మహోత్సవంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని భోగేశ్వర స్వామివారి అనుగ్రహం పొందారు.





# పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్**




**శ్రీసత్యసాయి జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ పిలుపునిచ్చారు.సోమవారం బిజెపి జాతీయ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు,మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచన తో మండల ప్రవాస్ యోజన లో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం అర్బన్ ప్రవాస్ యోజన పట్టణ అధ్యక్షులు జింకా చంద్రశేఖర్ అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా అర్బన్ ఇంచార్జి,శ్రీ సత్య సాయి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్ హాజరు అయ్యారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. ధర్మవరం పట్టణ పోలింగ్ బూత్ కమిటీలు, శక్తి కేంద్రాలు అదేవిధంగా వివిధ మోర్చాల కమిటీ లు పూర్తి చేయాలని తెలిపారు. నరేంద్ర మోడీ పిలుపు తో ఆత్మ నిర్భర భారత్ ద్వారా ప్రతి ఒక్కరూ స్వదేశీ ఉత్పత్తులను ఉపయోగించేటట్లు ప్రజలను జాగృత పరచాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. రాబోయే ఎన్నికల కు ప్రతి కార్యకర్త సిద్దంగా ఉండాలని తెలియచేశారు.వార్డు లలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య లను గుర్తించి వాటిని పరిష్కరించాలని తెలియచేశారు. ఈ కార్యక్రమం లో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబులేసు జిల్లా కార్యదర్శి డోలా రాజారెడ్డి,పోతుల సురేష్, సీనియర్ నాయకులు గిర్రాజు నగేష్, శంకర చంద్రశేఖర్, జింకా ప్రవీణ్,గుండా పుల్లయ్య, నాగభూషణ,చంద్రమౌళి, నబి రసూల్, రాధమ్మ, మహాలక్ష్మి, వరలక్ష్మి, విజయలక్ష్మి, శారదమ్మ,మల్లికార్జున ఓం ప్రకాష్,రవికుమార్, చెన్న ఆదినారాయణ బండ్లపల్లి రాజు, గంగులమ్మ,కొండమీద రాయుడు, మహేష్,ఈశ్వర్ నాయక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జూడో కరాటేలో ప్రతిభ చాటిన స్కూల్ విద్యార్థినులు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** జూడో కరాటే ఖురాష్ లో పట్టణానికి చెందిన జీవీఈ జడ్పీ హైస్కూల్ విద్యార్థినులు ప్రతిభ చాటడం జరిగిందని, ఎస్ జి ఎఫ్ జిల్లా పోటీలకు ఎంపిక కావడం జరిగిందని హెడ్మాస్టర్ సుమన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కురాఫ్ కరాటే ఎస్ జి ఎఫ్ జిల్లా పోటీలో దాదాపు నాలుగు వందల మంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది అని,ఖురాష్ డిస్టిక్ సెలక్షన్స్ లో 8వ తరగతి చదువుతున్నటువంటి విద్యార్థులు వి సింధు పాల్గొని, మైనస్ 32 కేజీ విభాగంలో మొదటి స్థానం సాధించి, స్టేట్ మీట్ కు సెలెక్ట్ అవడం జరిగింది అని తెలిపారు. ఈ విద్యార్థులు నవంబర్ 7, 8వ తేదీలలో అనంతపూర్ డి ఎస్ ఏ లో జరగబోయే స్టేట్ కురాష్ పోటీలకు ఎంపిక కావడం చాలా సంతోషకరమైన విషయమని తెలిపారు. అలానే 9వ తరగతి చదువుతున్న పి అఖిల రెండవ స్థానం, అలానే 9వ జి సుస్మిత రెండవ స్థానం, 8వ తరగతి చదువుతున్న బి ప్రణవి రెండవ స్థానం, 9వ తరగతి చదువుతున్న బి ప్రణీత రెండోవ స్థానం, 9వ తరగతి చదువుతున్న డి తన్మై రెండవ స్థానం సాధించడం జరిగిందన్నారు. జిల్లా నుంచి నుంచి రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను హెడ్మాస్టర్ సుమనతోపాటు పాఠశాల విద్యా కమిటీ, పి ఈ టి లు స్వరూప, సరళ, పాఠశాల ఉపాధ్యాయ, బోధనేతర సిబ్బంది అభినందన శుభాకాంక్షలు తెలిపారు. అలానే జాతీయ అంతర్జాతీయ స్థాయిలో మీరు ఎదగాలని మనస్ఫూర్తిగా హెడ్మాస్టర్ అభినందించారు. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ జూడో కోచ్లు ఇనాయత్ భాష, నవ్య శ్రీ ప్రత్యేకంగా అభినందించారు.

## పప్పు శనగలు పంపిణీ

**తాడిపత్రి, మేజర్ న్యూస్:**రైతులకు రాయితీపై పప్పు శనగ విత్తనాలు రైతు సేవా కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్నట్లు సోమవారం తాడిపత్రి మండల వ్యవసాయ అధికారి ఆంజనేయులు తెలిపారు.పప్పు శనగ క్వింటా పూర్తి ధర రూ.7,800 ఉండగా ప్రభుత్వ రాయితీ రూ.5,850 రైతులు చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. మండలానికి దాదాపు వెయ్యి క్వింటాళ్ల వరకు కేటాయించడం జరిగిందన్నారు. కావున రబీపంట సాగుకు వీలుగా నల్లరేగడి భూములు కలిగిన మండల పరిధిలో రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆధార్ కార్డు, పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డు లింక్ అయిన ఫోన్ నెంబర్‌తో రైతు సేవా కేంద్రాల్లో అధికారులు ను సంప్రదించి సబ్సిడీ వేరుశనగ విత్తనాలను తీసుకోవాలని తెలిపారు.

## 2 మెట్రిక్ టన్నుల రాయితీ జింక్ కేటాయింపు



శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండలానికి 2 మెట్రిక్ టన్నుల రాయితీ జింక్ కేటాయించారని మండల వ్యవసాయ అధికారి అన్వేష్ కుమార్ తెలియజేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ 10 కిలోల జింక్ బస్తా పూర్తి ధర 663.48, రాయితీ పై 10కిలోల బస్తా 100, రైతు వాటా 10కిలోల బస్తా 563.5 రూపాయలని తెలియజేశారు.జింక్ కావాల్సిన రైతులు మండల కేంద్రంలోని రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ సిబ్బందిని సంప్రదించాలని తెలియజేశారు.

## ముగిసిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం



**బుక్కపట్నం మేజర్ న్యూస్:** పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ ప్రతాప్ ఆధ్వర్యంలో ముగింపు రోజున ఉదయం స్థానిక సెంట్రల్ స్కూల్ విద్యార్థులతో మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లతో మత్తు పదార్థాల వినియోగం మరియు అక్రమ రవాణా పై స్థానిక పెనుగొండ పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ వెంకటేశులు ముఖ్యఅతిథిగా వచ్చి మత్తు పదార్థాలు స్వీకరించిన కుటుంబాలు చిన్నాభిన్నమవుడే కాకుండా సమాజం విచ్ఛిన్నమయ్యే ప్రమాదకరంగా ఉందని తల్లిదండ్రులు పిల్లల పట్ల శ్రద్ధ పెట్టాలని తెలియజేశారు.ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ప్రతాప్ మాట్లాడుతూ డ్రగ్స్ వల్ల యువత పెడదోవ పడుతుందని దానివల్ల అనేక అనర్థాలు జరిగి పరిస్థితి దాపురిస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో చంద్ర స్కూల్ హెడ్మాస్టర్ మాధవి లత మాట్లాడుతూ డ్రగ్స్ నిరోధంపై కఠినమైన చట్టాలు ఉన్నప్పటికీ అక్కడక్కడ వాటిని సేవించడం తద్వారా అనేకమైన అనర్థాలకు దారి తీయడం జరుగుతుందని తెలియజేశారు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జయప్ప మాట్లాడుతూ చదువుతోపాటు సామాజిక దృక్పథం అలవర్చుకున్న విద్యార్థి మంచి పౌరుడిగా సమాజంలో నిలుస్తాడని తెలియజేశారు చరిత్ర పరిశోధకుడు మైనా స్వామి మాట్లాడుతూ గగన్ మహల్ లాంటి చారిత్రకమైన ప్రదేశాన్ని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పిచ్చి మొక్కలను కంపలను తొలగించడం ఎంతో సంతోషదాయకమని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సెంట్రల్ యూనివర్సిటీ పరిశోధక విద్యార్థి నరసింహులు మరియు కళాశాల అధ్యాపకులు రామన్న చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులు జ్ఞానం వైపు అడుగు వేయాలి..

**రామగిరి సీఐ. వల్లాల శ్రీధర్ రాజు.**



**ధర్మవరం రూరల్. మేజర్ న్యూస్** విద్యార్థులు జ్ఞానం వైపు అడుగు వేయాలని గురువులు విజ్ఞాన సర్వస్వం అవ్వాలని రామగిరి సీఐ వల్లాల శ్రీధర్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని రుషి విద్యాలయంలో ఇన్వెస్టర్ సేర్మనీ వేడుకలు కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. అనంతరం సిఐ చేతుల మీదుగా హౌస్ మాస్టర్స్, మిస్టర్స్, కెప్టెన్, వైస్ కెప్టెన్, హెడ్ బాయ్, హెడ్ గర్ల్స్ కు బ్యాడ్జీలు ,కండువాలను అందజేశారు. అనంతరం సీఐ మాట్లాడుతూ ఐక్యత, సోదర భావం, సంస్కృతిని కాపాడడం ఎంతో ముఖ్యమని తెలిపారు. అనంతరం డీన్ భాస్కర్ రెడ్డి , ప్రిన్సిపాల్ కరణ్ స్వరూప సింగ్, సిపిఓ రవీంద్ర మాట్లాడుతూ ఎన్నికైన వారందరూ తమ విధులను బాధ్యతతో సక్రమంగా నిర్వర్తించాలని విద్యార్థులకు తెలియజేశారు. ఎన్నికలు ప్రజాస్వామ్యానికి నిదర్శనమని ఓటు ద్వారా మార్పు సాధ్యమవుతుందని తెలిపారు. విద్యార్థి దశ నుండే పిల్లలు రాజకీయ అవగాహన కలిగి సమ సమాజాన్ని స్థాపించేలా ప్రయత్నం చేయాలని తెలిపారు. ప్రతి విద్యార్థి ఒక జ్ఞాన సింధువు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఏఓ. రంగారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ కళ్యాణి, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్య పరిష్కారంపై కలెక్టర్‌కు కృతజ్ఞతలు

**బూదిలి తాడిమర్రి రాజశేఖర్ కుటుంబ సభ్యులు**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** భూ సమస్యను సత్వరం పరిష్కరించినందుకు శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ కు గోరంట్ల మండలం బూదిలి గ్రామానికి చెందిన తాడిమర్రి రాజశేఖర్ వారి కుటుంబ సభ్యులు పుట్టపర్తి కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో వ్యక్తిగతంగా కలిసి తమ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గతంలో గోరంట్ల మండలంలో తహసిల్దార్ గా పనిచేసిన ఓ తహసిల్దార్ తాడిమర్రి రాజశేఖర్ కుటుంబానికి చెందిన భూముల రికార్డులను తారుమారు చేసి, ఇతరుల పేర్లకు బదిలీ చేసిన విషయం కలెక్టర్ దృష్టికి వెళ్లింది. దీనిపై కలెక్టర్ స్వయంగా విచారణ జరిపి, నిజనిజాలను తెలుసుకొని రాజశేఖర్ కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకున్నారు. ఈ నిర్ణయం పట్ల సంతోషం వ్యక్తం చేసిన తాడిమర్రి రాజశేఖర్ మరియు కుటుంబ సభ్యులు, కలెక్టర్ నిజాయితీ, ప్రజా సమస్యలపై స్పందన, మరియు తక్షణ నిర్ణయ సామర్థ్యాన్ని ప్రశంసించారు. జిల్లా ప్రజలు కూడా కలెక్టర్ సేవా తపనను కొనియాడుతూ కలెక్టర్ కుతాడిమర్రి రాజశేఖర్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు మండల స్థాయిలో చెకుముకి సైన్స్ సంబరాలు

**ప్రధానోపాధ్యాయురాలు మహాలక్ష్మి**

**రామగిరి మేజర్ న్యూస్:** విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తిని శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం శాస్త్రీయ విచారణ ప్రోత్సహించడం ప్రధాన లక్ష్యం గల వేదిక జన విజ్ఞాన వేదిక. ఈ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాల విద్యార్థుల కోసం నిర్వహించబడే ఒక శాస్త్రీయ పోటీ మరియు ఉత్సవమే చెకుముకి సంబరాలు అని రామగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మహాలక్ష్మి పేర్కొన్నారు. మండలంలోని ఉన్నత పాఠశాలలు నసనకోట, కుంటిమద్ది ,పోలేపల్లి, పేరూరు, కేజీబీవీ, ఎం జె పి గురుకుల నసనకోట, పేరూరు విద్యార్థులు పాల్గొంటారని ఆమె తెలిపారు.

## "నా భర్త నాకే కావాలి"

**-రోడ్డుపై బైఠాయింపు**

**-భర్త ఇంటి ఎదుట కూర్చుని ఆవేదన వ్యక్తం చేసిన యువతి**



**తాడిమర్రి మేజర్ న్యూస్ :** నా భర్త నాకే కావాలి... ఆయనను వేరెవరూ దూరం చేయలేరు" అంటూ ఒక యువతి భర్త ఇంటి ఎదుట రోడ్డుపై బైఠాయింపుకు దిగింది. ఈ ఘటన తాడిమర్రి మండల కేంద్రంలో ప్రధాన రహదారి లో సోమవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే యువతి హిమబిందు తెలిపిన వివరాలకు తాడిమర్రి గ్రామానికి చెందిన యువకుడు ఓంకారేశ్వర్ తాడిమర్రి గ్రామానికి చెందిన యువతి హిమబిందు ని ప్రేమించి వివాహం చేసుకున్నాడు అని , . కొంతకాలంగా ఇరువురి మధ్య విభేదాలు తలెత్తడంతో 10 రోజుల క్రితం భర్త తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి ఉంటున్నాడు. భర్త తిరిగి తన వద్దకు రావాలని కోరుతూ ఆ యువతి భర్త ఇంటి ఎదుట కూర్చుని జోరుగా నినాదాలు చేస్తూ బైఠాయింపుకు దిగింది. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో ఆసక్తికర పరిస్థితులు నెలకొన్నాయి. స్థానికులు పెద్ద సంఖ్యలో గుమిగూడగా, సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని యువతిని శాంతింపజేసే ప్రయత్నం చేశారు. అందులో డిఎస్పి హేమంత్ కుమార్ , ముదిగుబ్బ సి ఐ శివరాముడు , ఎస్ ఐ కృష్ణవేణి యువతి హిమబిందు తో చరవాణిలో మాట్లాడి ఇరువురిని స్టేషన్ కు పిలిపించి న్యాయం చేస్తామని తెలపడంతో సద్దుమణిగింది.

# కోటి సంతకాల సేకరణలో మెట్టు విశ్వనాథ్ రెడ్డి

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** పీ 3 ద్వారా మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేసి, పేదింటి విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తూ, మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ చేయడం ముఖ్యమంత్రి చంద్రబాబుకు తగదని వైఎస్సార్సీపీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మెట్టు విశ్వనాథ్ రెడ్డి ఆరోపించారు. మెడికల్ కాలేజీలను ప్రభుత్వమే నడపాలని, పీ3 విధానం ద్వారా ప్రైవేటు వ్యక్తులకు మెడికల్ కళాశాలలను అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం వద్ద ఆయన ఆధ్వర్యంలో సోమవారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీ3 విధానాన్ని ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం జారీ చేసిన జీఓను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పీ3 విధానాన్ని రాష్ట్రంలోని మేధావులందరూ వ్యతిరేకిస్తున్నా, కూటమి నాయకులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. ప్రైవేటు వ్యక్తుల కు మెడికల్ కాలేజీలను అప్పగించకుండా ప్రభుత్వమే నడపాలన్నారు. మెడికల్ విద్యను పేదింటి పిల్లలకు అందించాలనే సదుద్దేశ్యంతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తన పాలనలో 17 మెడికల్ కళాశాలలకు అనుమతి తెచ్చి, అందులో 7 కళాశాలల నిర్మాణం చేపట్టి పూర్తి చేశారన్నారు. మిగిలినవి వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయన్నారు. పూర్తి చేసిన వాటిలో 5 కళాశాలలను



ప్రారంభించగా, 1 కళాశాలను చంద్రబాబే ప్రారంభించారని, మిగిలిన ఒక్క కళాశాలకు సీట్లు కెటాయించకుండా అడ్డుపడ్డాడని విమర్శించారు. అయితే తన హయాంలో ఒక్క మెడికల్ కళాశాల కు కూడా అనుమతులు తీసుకురాకుండా, నిర్మించకుండా వాటిని పీ3 విధానం ద్వారా ప్రైవేటు వ్యక్తులకు అప్పగించిన చంద్రబాబు పేదింటి విద్యార్థులకు తీరని అన్యాయం చేశారని ఆరోపించారు. చంద్రబాబు తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోక పోతే పార్టీ ఆదేశాలతో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కన్వీనర్ మేకల శ్రీనివాసులు, మున్సిపల్ చేర్ పర్సన్ పొరాళు శిల్ప, చేనేత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొరాళు శివ, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బీటీపీ గోవిందు, కౌన్సిలర్లు గోవిందరాజులు, శ్రీలక్ష్మి, షాబీరాబి, శారదమ్మ, ఐనాపురం మంజునాథ, పైతోట సంజీవ, ఫక్రుద్దీన్, మాజీ కౌన్సిలర్లు రఘురాం, చుంచుల నాగప్ప, డి.హీరేహాళ్ మండల కన్వీనర్ రవీంద్రనాథ్ రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు దిలావర్ భాష, సోమలాపురం సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, ఆనంద్, బషీర్, నిజాముద్దీన్, బీగాల అజయ్, తిప్పేస్వామి, యూత్ ప్రెసిడెంట్ అరవింద్ బాబు, స్టూడెంట్ విభాగం అధ్యక్షులు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీ స్థలాలు ఆక్రమణలపై చర్యలు చేపట్టాలి

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** స్థానిక వ్యవసాయ సహకార పరపతి సంఘానికి చెందిన అత్యంత విలువైన భూములు అన్యాక్రాంతమయ్యాయని, వాటిని తిరిగి స్వాధీనం చేసుకొని, సొసైటీ అభివృద్ధికి వినియోగపడేలా చర్యలు తీసుకోవాలంటూ సోమవారం కూటమి నాయకులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన ప్రత్యేక అధికారి జనార్ధన్ కు వినతి పత్రం అంద జేశారు. పట్టణ నడిబొడ్డున గుంజేపల్లి రెవెన్యూ గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 893 - 1 లో సొసైటీకి రెండు ఎకరా ల 40 సెంట్లు అత్యం త విలువైన భూమి ఉందని, గత కొన్ని సంవత్సరాలుగా పలువురు సొసైటీ భూములను ఆక్రమిం చుకున్నారన్నారు. గతంలో సర్వే నిర్వ హించి హద్దులు సైతం గుర్తించి ఆక్రమణదా రులకు నోటీసులు సైతం ఇవ్వడం జరిగిం దన్నారు. సంబంధిత అధికారులు చర్యలు చేపట్టకపోవడంతో సొసైటీకి చెందిన కోట్లాది రూపాయలు విలు వ చేసే భూములు ఆక్రమణదారుల చేతులలో ఉన్నాయ న్నారు. ఆక్రమణ దారులపై చర్యలు తీసుకొని అత్యంత విలువైన సొసైటీ భూములను స్వాధీనం చేసుకొని సొసైటీ అభివృద్ధికి వాటిని వినియోగించేలా



చర్య చేపట్టాలని వారి ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రైతు సంఘం కార్య దర్శి రమేష్ బాబు, క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్, బిజెపి రాష్ట్ర అగ్రికల్చర్ రీసెర్చ్ కో కన్వీనర్ సోమల ప్రకాష్, బిజెపి సీనియర్ నాయకులు రామకృష్ణ, ఉత్తమ నాయుడు, నారాయ ణస్వామి, చినగాని నరసింహ యాదవ్, అమర, సూర్య నారాయణ, కొలసాని చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## లేపాక్షి ఆలయం పై కార్తీకదీపం వెలిగించిన చైర్మన్ రమానందన్

**లేపాక్షి మేజర్ న్యూస్:** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి ఆలయం లో కార్తీకమాసం పురస్కరించుకొని ఆలయ కమిటీ చైర్మన్ రమానందన్ ఆలయం పై భాగంలో కార్తీక దీపం ను వెలిగించడం జరిగింది



ఆయన మాట్లాడుతూ కార్తీకమాసం ను పురస్కరించుకొని ఇకపై ప్రతి ఏడాది గజ స్థంభం ముఖద్వారం పై కార్తీకదీపం వెలగిస్తామని తెలిపారు లేపాక్షి లో నుండి ఆలయం వైపు చూసిన వారికి కార్తీకదీపం దర్శనం జరుగుతుందన్నారు. ఆయనతోపాటు అర్చకులు లక్ష్మీ నరసింహ శర్మ, శ్రీనివాసుమూర్తులు పాల్గొన్నారు .

## అనారోగ్యంతో యూనియన్ మాజీ వైస్ ప్రెసిడెంట్ రామాంజినేయులు మృతి

**మడకశిర మేజర్ న్యూస్ :** స్థానిక పట్టణంలో ఉన్నసింహాగిరి ఫోర్ వీలర్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ మాజీ వైస్ ప్రెసిడెంట్ రామాంజినేయులు సోమవారం అనారోగ్యం తో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న యూనియన్ సభ్యులు



మృతిడి ఇంటి వద్దకు చేరుకొని కుటుంబ సభ్యులను వారు పరామర్శించారు. ఈ సందర్భంగా యూనియన్ అన్ని విధాలుగా అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు యూనియన్ సభ్యులు భరోసా కల్పించారు.

## సుగూరు ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ఏకశిలా హనుమాన్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

**హిందూపురం మేజర్ న్యూస్:** సుగూరు ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ఏకశిలా హనుమాన్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమం ఎంతో వైభవంగా



నిర్వహించబడింది. ఈ ఉత్సవం సాదరంగా స్థానిక ప్రజలు, భక్త సంద్రం, తదితరుల సమక్షంలో ఘనంగా జరిగింది.మంగళదాయక కార్యక్రమంగా భూమి పూజ సుగురు గ్రామంలోని ప్రసిద్ధ ఆంజనేయ స్వామి దేవస్థానం వద్ద ఏకశిలా హనుమాన్ విగ్రహం స్థాపన కోసం భూమి పూజ నిర్వహించబడింది. భారీగా 44 అడుగుల విజయ హనుమాన్ ప్రతిమ కోసం ప్రత్యేకంగా 500 టన్నుల ఏకశిలను ఉపయోగించారు. ఇది ప్రత్యేక వాహనంపై ఏర్పాటు చేసి, ఆలయం వద్దకు తరలించబడింది.ప్రజాసామూహిక హర్షం ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, మంగళ వాయిద్యాలు, మంత్రోచ్ఛారణ, హారతులు నిర్వహించారు. మార్గదర్శకులు, గ్రామ పెద్దలతో పాటు హిందూపురం పరిసరాల పట్టణ భక్తులు కూడా విచ్చేసారు.విగ్రహ విశిష్టత ఈ ఏకశిలా హనుమాన్ విగ్రహం ద?????భారతదేశంలో నిర్మించబడిన మహా విగ్రహాల్లో ఒకటి అవనుంది. ఇది భక్తులకు ఆధ్యాత్మిక శక్తితత్త్వాన్ని, సైర్యాన్ని అందించనుందని స్థానికులు పేర్కొన్నారు. భక్తుల సంకల్పంతో ఆలయంలో సాధికారంగా సంపూర్ణంగా విగ్రహాన్ని ప్రతిష్ఠించనున్నారు.భక్తుల సందర్శనకు పురస్కరించుకుని సుగురు ఆలయానికి సందర్శకులు గణనీయంగా పెరగనున్నారు. ఆంజనేయ స్వామి విజయశీల, దైవిక శక్తి, విశాలమైన విగ్రహ దర్శనం కోసం ఈ ప్రాంతం త్వరలోనే హిందూపురం ప్రాంతీయ ఆధ్యాత్మిక కేంద్రంగా మారనుంది.ఈ కార్యక్రమంలో హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి, టిడిపి జిల్లా అధ్యక్షుడు కొల్లకుంట అంజనప్ప, ఎమ్మెల్యే పి ఏ శ్రీనివాసరావు, కార్పొరేషన్ డైరెక్టర్లు బేవినహల్లి ఆనంద్, పరిమళ, జే వి ఎస్ అనిల్ కుమార్, ప్రెస్ వెంకటేష్, రాయల్ గోపాల్, నిమ్మకాయల రాము, ఆకుల ఉమేష్, మంగేష్, మంజునాథ్, మోద శివ, చంద్రమోహన్, రాఘవేంద్ర, వైసీ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు పరిశీలించిన అధికారులు

### ప్రజా పరిష్కార వేదికలో వినతికి స్పందన

**తనకల్లు, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ రోడ్‌లో రోడ్డు ఇరువైపులా దుకాణదారులు ఆక్ర మణలు చేయడంతో ప్రజలకు రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఇటీవల కదిరిలో జరిగిన నియోజకవర్గ ప్రజా పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్‌లకు కొందరు స్థానికులు విన్నవిం చారు. దీనిపై స్పందించిన మండల అధికారులు సోమవారం ఆ రోడ్డును పరిశీలించారు. ఈ రహదారి ఆర్అం డ్బీ శాఖ పరిధిలో ఉన్నందున దుకాణాల విస్తీర్ణం, ఆక్రమణ స్థితిని పరిశీలించి వాటిని తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.ఈ పరిశీలనలో తహశీల్దార్ షాబుద్దీన్, ఎంపీడీవో రామా నాయక్, ఎస్ఐ గోపి, ఆర్ఐ అశోక్, పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి రెడ్డి, స్థానికులు రామకృష్ణ, చిన్నప్ప, చంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు కొండూరు విద్యార్థిని ఎంపిక

**లేపాక్షి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 9వ తరగతి చదువుతున్న శ్రావణి రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేషగిరి బాబు, వ్యాయామ ఉపాధ్యాయులు శివకుమార్



తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మండల స్థాయిలో నిర్వహించిన చెస్ పోటీల్లో శ్రావణి విశేష ప్రతిభ కనబరిచిందన్నారు. డివిజన్ స్థాయిలో జరిగిన పోటీల్లో రాణించిందన్నారు. రాష్ట్రస్థాయికి ఉమ్మడి అనంతపురం జిల్లా నుండి 32 మంది అండర్ 17 విభాగంలో పోటీ పడగా ఐదు మంది రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారన్నారు. అందులో శ్రావణి ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుందని వారు తెలిపారు. ఈనెల ఏడవ తేదీ నుండి 9 వరకు మన్యం జిల్లా పార్వతీపురంలో నిర్వహించే రాష్ట్రస్థాయి చెస్ పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారిని శ్రావణిని పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ నాగరాజు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

## బిజెపి విస్తరణ, పటిష్టతకు అందరూ కృషి చేయాలి

### బిజెపి మండల అధ్యక్షుడు బసిరెడ్డి అంజన్ రెడ్డి

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** మండలంలో బిజెపి విస్తరణ, పటిష్టత, కూటమి ప్రభుత్వాలు అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బిజెపి మండల అధ్యక్షులు బసిరెడ్డి అంజన్ రెడ్డి తెలిపారు. పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు సోమవారం స్థానిక బీజేపీ కార్యాలయంలో మండల ప్రవాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా అంజన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు మండలం లో పార్టీ విస్తరణ, పటిష్టత, ప్రజలలో పార్టీ మరింత మమేకంకావడం, కూటమి ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను విరివిగా ప్రజలకు వివరించడం, పార్టీని బలోపేతం చేయడానికి, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న నాయకులకు గుర్తింపుగా ఏర్పాటు చేయనున్న నూతన కమిటీల ఏర్పాటుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు. పార్టీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ గంగులకుంట గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు రామకృష్ణ, బిజెపి రాష్ట్ర అగ్రి కల్చర్ రీఛార్జ్ కో కన్వీనర్ సోమల ప్రకాష్, గడ్డం ఓబిరెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గంగాధర్ రెడ్డి, సంజీవరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రామ్మోహన్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఫణింద్రగౌడ్, ఉపాధ్యక్షులు చిన్న కోట్ల చంద్ర, కార్యదర్శి ప్రసాద్, నాగేంద్ర, అమీర్, రాజా తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నిలుపుకుంటున్నాం

**-ఎమ్మెల్యే అమిలినేని**
**గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ**
**నారా లోకేష్ పర్యటనకు జన నీరాజనాలు పలుకుదాం**



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** ఎన్నికల ముందు గ్రామాల్లో పర్యటించినపుడు ఏ గ్రామానికి వెళ్లిన మా గ్రామానికి రహదారి నిర్మించండి అంటూ అడిగే వారని ఆనాడు అధికారంలోకి వచ్చిన తరువాత తప్పకుండా రోడ్లు నిర్మిస్తామని మాట ఇచ్చాం. అధికారంలోకి వచ్చి ఏడాదిన్నరలోనే చాలా వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రోడ్లు మంజూరు చేయించామని త్వరలోనే మరిన్ని రోడ్లు మంజూరు చేయిస్తామని అలాగే వాటిని నిర్మించి ఇబ్బంది లేకుండా చూస్తామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు. సోమవారం శెట్టూరు మండలం చెర్లోపల్లి ప్రధాన రహదారి నుంచి ఖైరేవు గ్రామానికి డీఎమ్ఎఫ్ నిధుల ద్వారా మంజూరైన ఒక కోటి రూపాయల నిధులతో 1.5 కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి స్థానిక నాయకులు, అధికారులతో కలసి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు భూమి పూజ నిర్వహించారు. భూమి పూజకు విచ్చేసిన ఎమ్మెల్యే అమిలినేనికి గ్రామస్థులు ఘనంగా గజమాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధికంగా పంచాయితీలల్లో వైసీపీ సానుభూతి పరులు ఉన్నప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ గ్రామాల అభివృద్దే ధ్యేయంగా పంచాయతీలకు నిధులు కేటాయించారు. గడిచిన ఐదేళ్లు పంచాయతీలకు నిధులు ఇవ్వకుండా నిర్వీర్యం చేశారని నేడు పంచాయతీలు అభివృద్ధి బాటలో నడుస్తున్నాయని, పీఎమ్ జీఎస్ గ్రాంటూ ద్వారా జిల్లాకు 39 రహదారులు మంజూరైతే అందులో మన కళ్యాణదుర్గం ప్రాంతానికి 24 రోడ్లు మంజూరు చేశారని, మన ప్రాంతం మీద ముఖ్యమంత్రికి ఉన్న ప్రత్యేక అభిమానానికి నిదర్శనం అన్నారు. అలాగే ఖైరేవు గ్రామంలో కోటి రూపాయల నిధులతో సీసీ రోడ్లు మంజూరు అయ్యాయని, అదే గ్రామం నుంచి శెట్టూరు మండల కృంద్రానికి 6 కిలోమీటర్ల రోడ్డు కూడా మార్చి లోపు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ నెల 07న సాయంత్రానికి మన ఐటీ, విద్యా శాఖ మంత్రి వర్యులు కళ్యాణదుర్గం చేరుకుంటారని ఉత్తమ కార్యకర్తలకు అవార్డులు అందిస్తారని, అదే రోజున సాయంత్రం నాయకులతో సమావేశం నిర్వహిస్తారని, తిరిగి 08న ఉదయం రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే కనకదాసు జయంతిలో పాల్గొని విగ్రహావిష్కరణ చేస్తారని అందుకు మన ప్రాంథంలో ప్రజలు తండోపాతండాలుగా తరలివచ్చి జన నీరాజనం పలకాలని అన్నారు.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

## గ్రామీణ ప్రాంతాల్లో
# వైద్యసేవల విస్తరణ..

**- రూ.7.85 కోట్లతో గ్రామీణ ఆరోగ్య కేంద్రాలకు భవనాల నిర్మాణం.**



**రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్** రాయదుర్గం నియోజకవర్గ పరిధిలో ఏడాదిలోపు రూ.7.85 కోట్ల వ్యయంతో గ్రామీణ ఆరోగ్య కేంద్రాల భవన నిర్మాణాలు చేపట్టబోతున్నట్లు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు. రాయదుర్గం రూరల్ పరిధిలోని బి ఎన్ హళ్లి గ్రామంలో సోమవారం ఆయన గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఆరోగ్యపరంగా వైద్య సేవలను పల్లె ప్రజలకు మరింత చేరువ చేయడానికి భవన నిర్మాణాలను చేపట్టబోతున్నామన్నారు. వైద్యరంగంలో మౌలిక వసతుల కల్పన ద్వారా గ్రామస్తులకు మెరుగైన సేవలు అందుతాయన్నారు. వివిధ పద్దుల కింద ప్రభుత్వం వీటిని మంజూరు చేసిందన్నారు. పీఎం అభిమ్ కింద డి హీరేహాల్ మండలానికి రెండు, కనేకల్లులో రెండు, బొమ్మనహాల్ లో మూడు చొప్పున 7 ప్రాంతాల్లో గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు నిర్మించడం జరుగుతుందన్నారు. ఒక్కో భవనానికి రూ.42 లక్షలు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. వాటితో పాటు 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా ఒక్కో భవనానికి రూ.36 లక్షలు చొప్పున నాలుగు ప్రాంతాల్లో భవనాలు నిర్మిస్తామన్నారు. వివిధ దశల్లో ఆగిపోయిన 24 భవన నిర్మాణాలకు రూ.3.50 కోట్లు ఖర్చు చేయనున్నట్లు వెల్లడించారు. ఏడాదిలోపు నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు రూ.7.85 కోట్ల వ్యయంతో గ్రామీణ ఆరోగ్య కేంద్రాలకు భవనాలు నిర్మించడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రజలకు త్వరలోనే వీటిని అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. మిగిలిన గ్రామాల్లో రానున్న ఆర్థిక సంవత్సరంలో నిర్మిస్తామని కాలవ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ జె మునిస్వామి మండల కన్వీనర్ కురుబ హనుమంతు, ,మాజీ జెడ్పిటిసి విజయ్ కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు కాటా వెంకటేశులు కదరంపల్లి సోమశేఖర్సో కాటా వెంకటేశులు కదరంపల్లి సోమశేఖర్మ, వీరేశ్ అశోక్ మధ్యాహ్నప్ప సర్పంచులు మల్లేష్ అప్ప అశోక్ వన్నూరు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల
# పరిష్కార వేదిక

**105 పిటిషన్లు స్వీకరించిన జిల్లా ఎస్పీ!!**

**ప్రతి ఫిర్యాదును చట్ట పరిధిలో విచారించి పరిష్కరించాలనే ఆదేశాలు,**



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.** జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ. జగదీష్, నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో ముఖాముఖి మాట్లాడుతూ, "ప్రజల సమస్యలు త్వరితగతిన, న్యాయపరంగా పరిష్కారం కావాలి. ప్రతి ఫిర్యాదును చట్ట పరిధిలో పరిశీలించి, నాణ్యతతో పరిష్కరించాలి" అని జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన పిటీషనర్లతో స్వయంగా మాట్లాడి, వారి సమస్యలను లోతుగా తెలుసుకున్నారు. మొత్తం 105 ఫిర్యాదులు స్వీకరించిన ఆయన, సంబంధిత పోలీసు అధికారులకు అక్కడికక్కడే ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేసి, తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. జగదీష్, మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించినట్లు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా ప్రజలకు న్యాయం చేయడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని గెలుచుకోవడం పోలీసు విభాగం కర్తవ్యమని, ప్రతి అధికారుడు ఈ కార్యక్రమాన్ని బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. ఫిర్యాదుల్లో భార్యాభర్తల మధ్య కుటుంబ తగాదాలు, భూమి వివాదాలు, రహదారి సమస్యలు, పొరుగువారితో తగాదాలు, ఆస్తి వివాదాలు వంటి పలు అంశాలు ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం మహిళా డీఎస్పీ ఎస్. మహబూబ్ బాషా, వివిధ సర్కిల్ ఇన్స్పెక్టర్లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ప్రజలతో ఆత్మీయంగా మాట్లాడి, వారి సమస్యలను విన్న ఎస్పీ తీరు ప్రజల మన్ననలను పొందింది.

# ముగిసిన 69వ స్కూల్ గేమ్స్ సెపక్ తక్రా పోటీలు





ఉరవకొండ, మేజర్ న్యూస్ : స్థానిక జిల్లా పరిషత్ ( సెంట్రల్) ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో రెండు రోజులపాటు జరిగిన 69వ ఏపీ స్కూల్ గేమ్స్ సెపక్ తక్రా పోటీలు సోమవారంతో ముగిసినట్లు హెచ్ఎం పి రాజేశ్వరి, ఏపీ సెపక్ తక్రా ఫెడరేషన్ కార్యదర్శి శ్రీనివాసులు, పరిశీలకు రమేష్ తెలిపారు. సెపక్ తక్రా పోటీల ముగింపు కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారులు హెచ్. ఈశ్వరప్ప, రమాదేవి, ఎస్.కె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం సత్యనారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆర్గనైజింగ్ కార్యదర్శి మారుతి ప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయులు పుల్లా రాఘవేంద్ర పోటీల్లో గెలుపొందిన జిల్లా సెపక్ తక్రా జట్ల వివరాలను వెల్లడించారు. అండర్ 19 బాలురు విభాగంలో కృష్ణాజిల్లా జట్టు అనంతపురం జిల్లా జట్టు తో పోటీ పడగా కృష్ణా జిల్లా జట్టు విజయం సాధించినట్లు, అండర్ 19 బాలికల ఫైనల్స్ లో కృష్ణాజిల్లా జట్టు అనంతపురం జిల్లా జట్టు పై పోటీ పడగా కృష్ణాజిల్లా జట్టు విజయం సాధించినట్లు వెల్లడించారు. అండర్ 14 ఇయర్స్ బాలుర విభాగంలో తూర్పుగోదావరి జిల్లా జట్టు పశ్చిమ గోదావరి జిల్లా జట్లు పోటీ పడగా ఈస్టు గోదావరి జిల్లా జట్టు విజయాన్ని సాధించినట్లు తెలిపారు. అండర్ 14 ఇయర్స్ బాలికల విభాగంలో నెల్లూరు జిల్లా జట్టు పశ్చిమ గోదావరి జిల్లా జట్టుతో పోటీ పడగా కృష్ణ జిల్లా జట్టు విజయం సొంతం చేసుకున్నట్లు తెలిపారు. పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు ఎంఈఓలు హెచ్. ఈశ్వరప్ప, రమాదేవి, హెచ్ఎంలు పి రాజేశ్వరి, సత్యనారాయణ ఆధ్వర్యంలో జ్ఞాపికలు, ట్రోఫీలతో సత్కరించారు. వ్యాయామ ఉపాధ్యాయులు కె నాగరాజు, టి. ప్రభాకర్, పి సంజీవ కుమార్, నాగేంద్ర, కృష్ణ, జనార్ధన్ రాయుడు, హలీమా, ఇస్మాయిల్, సురేష్, ఓబులేసు, మౌనిక, సునీల్, బండారు శ్రీనివాసులు పాల్గొన్నారు.

# నేడు, రేపు జరుగు సమావేశాలలో స్థానిక సంస్థల ఎన్నికల గురించి చర్చిస్తాం

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేవరగుడి జగదీష్




గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు పట్టణం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేవర గుడి జగదీష్ మాట్లాడుతూ నవంబర్ 4వ తేదీన రాష్ట్ర కార్యవర్గ సమావేశం విజయవాడలో జరుగుతుంది, అదే విధంగా నవంబర్ 5వ తేదీన రాష్ట్ర కౌన్సిల్ సమావేశం కూడా జరుగుతుంది. ఈ రెండు సమావేశాల్లో కూడా మా జాతీయ కార్యదర్శి కామ్రేడ్ కే రామకృష్ణ పాల్గొంటారు. ముఖ్యంగా 26 జిల్లాల నుండి సమితి సభ్యులు కూడా సమావేశంలో పాల్గొంటారు. ప్రధానంగా ఈ సమావేశాల్లో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల గురించి చర్చించి, రానున్న స్థానిక సంస్థల్లో మరి ఎలాంటి రాజకీయ విధానాన్ని సిపిఐ అవలింబపోతునటివంటి విషయాన్ని ఈ సమావేశంలో చర్చించబోతున్నాం. ఇప్పుడున్నటువంటి ఎన్డీఏ బిజెపి ప్రభుత్వం యొక్క ప్రజావ్యతిరేక చర్యలకు ముగింపు కోసమైనా కూటమి పార్టీలకు సరైన గుణపాఠం చెప్పడానికి అన్ని పార్టీలను ఏకం చేసి సమైక్యంగా పోటీ చేయడమా లాంటి, విషయాలను మా పార్టీ సమితి సమావేశాలలో చర్చించబో తున్నామన్నారు. రాష్ట్రంలో స్థానిక సంస్థలు ఎన్నికలకు సిద్ధమవడానికి మా పార్టీ రాష్ట్ర సమావేశంలో చర్చించబోతున్నామని కావున ప్రతి ఒక్కరు తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ బి గోవింద్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ మురళి కృష్ణ, ఏఐటీయూసీ జిల్లా నాయకులు మహేష్ సిపిఐ పట్టణ ప్రధాన కార్యదర్శి ఎస్.గోపీనాథ్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, సిపిఐ మండల కార్యదర్శి రాము రాయల్, సిపిఐ పట్టణ కార్యవర్గ సభ్యులు దేవేంద్ర, ఏఐఎస్ఎఫ్ నియోజవర్గ అధ్యక్షులు వి వినోద్ పాల్గొన్నారు.

# కార్మికులపై వేధింపులు ఆపాలి



**అనంతపురం, మేజర్ న్యూస్,** గవర్నమెంట్ హాస్పిటల్ లో సూపర్వైజర్లుగా పనిచేస్తున్న కార్మికులు సిఐటి యు లో కి చేరడమైనది సిఐటి యు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర కుమార్ సమక్షంలో మొత్తం 22 మంది చేయడమైనది ఈ సందర్భంగా కార్మికుల నిర్దేశించి మాట్లాడుతూ పద్మా ఏజెన్సీ వచ్చిన తర్వాత కార్మికుల వేధింపులకు గురవుతున్నారు ఎన్నో సంవత్సరాలుగా గవర్నమెంట్ హాస్పిటల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మెడికల్ కాలేజ్ లో పనిచేస్తున్నప్పటికీ కొత్తగా వచ్చిన ఏజెన్సీ ఎండి భాస్కర్ నాయుడు ఇప్పుడు మీరు పనిలో వద్దు చెప్పడం దారుణం ఏ నిబంధనల పేరుతో తొలగిస్తున్నారు మాకు నోటీసు ఇవ్వండి అని కార్మికులు అడిగినప్పటికీ సమస్యలు దాటేయడం సరైన పద్ధతి కాదు కాబట్టి రేపు అనగా నాలుగో తేదీ ఉదయం ఏడు గంటలకు రాయలసీమ జిల్లాల్లో ఉన్న కార్మికులు ఐక్యమై నిరసన కార్యక్రమం చేపట్టడం అయినది ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఏటీఎం నాగరాజు సిఐటియు నగర కార్యదర్శి ముర్తుజా జిల్లా కమిటీ సభ్యురాలు నల్లమ్మ సూపర్వైజర్ యూనియన్ అధ్యక్షులు రామంజి ఉపాధ్యక్షులు సుధాకర్ సెక్రటరీ లక్ష్మన్న జాయింట్ సెక్రెటరీ కోటేశ్వరి ట్రెజరర్ నాగేష్ కార్యదర్శులు లోకేశ్వరి శ్రీరాములు భారతి రఘు రామాంజనేయులు సలహాదారులు శివకుమార్ రామచంద్ర వందమంది పాల్గొనడం జరిగింది.

# నేడు కలెక్టర్, ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ రాక

**-మండల కన్వీనర్ కృష్ణమూర్తి**



**అమరాపురం మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని శైవ క్షేత్రమైన హేమావతి గ్రామంలో వెలసిన శ్రీ ఎంజెర సిద్దేశ్వర స్వామి దర్శనార్థ నిమిత్తం జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ మరియు మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు, మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి ముఖ్య అతిథులుగా ఆలయ దర్శనానికి విచ్చేస్తున్నట్లు మండల కన్వీనర్ కృష్ణమూర్తి మరియు హేమావతి తెలుగుదేశం పార్టీ శ్రేణులు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు అత్యధికంగా హాజరై వారికి స్వాగతం కోరాలని తెలిపారు. అలానే స్థానిక శాసనసభ్యులు టిటిడి పాలకమండలి సభ్యులు ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి నియోజకవర్గంలో ఉన్న ప్రజా ప్రతినిధులు ఉన్నతాధికారులు పాల్గొంటారని, అదేవిధంగా హేమావతి గ్రామ పంచాయతీని గత ఎన్నికల హామీల సందర్భంగా హేమావతి పంచాయతీని దత్తత తీసుకోవడంలో భాగంగా పంచాయతీని ఏ విధంగా అభివృద్ధి చేయాలి దానికి కావలసినటువంటి మౌలిక సదుపాయాలు, విశ్లేషణ అనేటువంటి ఉద్దేశంతో జిల్లా అధికారులను నియోజకవర్గ అధికారులను పిలిపించుకొని సమావేశాన్ని ఏర్పాటు చేసి హేమావతి గ్రామపంచాయతీ అభివృద్ధికి ప్రణాళికను అమలు చేయుటకు ఉన్నత అధికారులతో సమీక్ష నిర్వహించనున్నట్లు, మరియు అదేవిధంగా ఉదుగురు గ్రామ సమీపాన ఉన్న ఒక్క మార్కెట్ స్థల పరిశీలన చేయడం జరుగుతుందని మండల కన్వీనర్ కృష్ణమూర్తి , ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు జయకుమార్, టిఎన్టియు సీ తాలుక ఉపాధ్యక్షులు రామచంద్రప్ప, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజ్, సింగల్ విండో అధ్యక్షులు గణేష్,క్లస్టర్ కన్వీనర్ కృష్ణమూర్తి,పంచాయతీ అధ్యక్షుడు తిప్పాజప్ప తెలిపారు. అదేవిధంగా మండలంలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కూటమి నాయకులు జనసేన బిజెపి మరియు మండలంలో ఉన్న అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని, ఈ కార్యక్రమానికి మండలంలో ప్రజాప్రతినిధులు డీలర్ సంఘం అధ్యక్షులు ఉపాధ్యక్షులు పంచాయతీ కన్వీనర్లు యూనిట్ ఇన్చార్జీలు బూత్ ఇన్చార్జీలు , యానిమేటర్లు ఫీల్డ్ అసిస్టెంట్లు మహిళా సంఘాల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్సీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు జయకుమార్ అధ్యక్షులు రామచంద్రప్ప, బూత్ ఇన్చార్జీలు శ్రీనివాస్ యాదవ్, తదితరులు కోరారు.

# తొక్కిసలాటలో మృతి చెందిన వారికి నివాళి

**-ఇంచార్జ్ ఈరలక్కప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి జీబీ శివకుమార్.**



గుడిబండ,మేజర్ న్యూస్: వైయస్సార్సీపి పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కాశీ బుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో మృతి చెందిన వారికి ఆత్మకు శాంతి కలగాలని సోమవారం మండల కేంద్రంలో ఉన్న వైయస్సార్ విగ్రహం వద్ద వైయస్సార్సీపి ఇంచార్జ్ వైస్సార్సీపీ నియోజకవర్గ ఇంచార్జ్ ఈరలక్కప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి జిబి శివకుమార్ ఆధ్వర్యంలో నాయకులు కొవ్వొత్తులతో నివాళులర్పించి,వారి ఆత్మకు శాంతి కలగాలని మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ యంజార్ గౌడ్, గుడిబండ సర్పంచ్ కరుణాకర్, కేరెకర సర్పంచ్ శివన్న, గుణ్జే మోరబగల్ మాజీ సర్పంచ్ నాగరాజు గుప్తా, ఎంపీటీసీ పాత లింగప్ప గుడుద్దహళ్లి నాగరాజు, మాజీ డీలర్ నాగరాజు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మనోబలంతో విద్యార్థులు

# అద్భుతాలు సాధించవచ్చు..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** అనంతపురం కెఎస్ఎన్ మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ టీం, ది ఐడియల్ లివింగ్ ఆధ్వర్యంలో అనంతపురం రూరల్ పరిధిలో లెనిన్ నగర్ లో సోమవారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు 100 మొక్కలు నాటారు. ప్రకృతి పరిరక్షణకు సంబంధించి అవగాహన కల్పించేందుకు విద్యార్థులు, అధ్యాపక బృందంతో కలిసి ర్యాలీ నిర్వహించిన తర్వాత కళాశాల ప్రాంగణంలో కూడా కళాశాల ప్రిన్సిపల్ మొహమ్మద్ షఫీ, సైకాలజిస్ట్ ఎలుగు సురేష్ కుమార్, అధ్యాపకులు, రామకృష్ణ, పర్వీన్ మొక్కలు నాటారు. మధ్యాహ్నం 3 గంటల నుండి 5 గంటల వరకు విద్యార్థుల లక్ష్యసాధనకు అవసరమైనటు వంటి వ్యక్తిత్వ వికాస శిక్షణను కళాశాల సెమినార్ హాల్ లో చేపట్టారు. ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్ అధ్యక్షతన, ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ సైకాలజిస్ట్ ది ఐడియల్ లివింగ్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎలుగు సురేష్ కుమార్ ప్రకృతి పరిరక్షణ పై అవగాహన కల్పిస్తూ, విద్యార్థులకు వారెంచుకున్న లక్ష్యాలను సాధించడానికి బుద్ధిబలంతో పాటు మనోబలం అవసరమని తెలిపారు. కార్యక్రమంలో 400 మంది విద్యార్థులు, వైస్ ప్రిన్సిపల్ లక్ష్మీ రంగయ్య, పూజారి వెంకటేష్, అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ బృంద సభ్యులు పాల్గొన్నారు.

## హిందూపురంలో కల్తీ కల్లు

# వ్యాపారంపై బీఎస్పీ ఆగ్రహం

**ప్రభుత్వ నిర్లక్ష్యంపై మండిపాటు**




**హిందూపురం మేజర్ న్యూస్** బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) ఆధ్వర్యంలో హిందూపురం ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కొల్లకుంట నాగరాజు మాట్లాడుతూ, హిందూపురం పరిసర గ్రామాల్లో కల్తీ కల్లు తాగి పలువురు ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురై ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. .కల్తీ కల్లు కారణంగా పలువురు మతిస్థిమితం కోల్పోయి ఆస్పత్రిపాలు అవుతుండటం, కొంతమంది ప్రాణాలు కోల్పోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని నాగరాజు అన్నారు. రాష్ట్ర కార్యదర్శి శ్రీరాములు మాట్లాడుతూ, ఉన్నతాధికారులు సందర్శనకు వస్తున్నారనే సమాచారం అందగానే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులలో కొందరిని డిశ్చార్జ్ చేయడం, మరికొందరిని వేరే ఆసుపత్రులకు తరలించడం జరిగిందని తెలిపారు. శాసనకోట, మోద శ్రీరంగరాజుపల్లి, గొరవనహళ్లి తదితర గ్రామాల్లో కల్లుతో అనారోగ్యానికి గురై ఆసుపత్రుల్లో చేరిన వారందరి పరిస్థితిని ప్రభుత్వం పరిగణించి కల్తీ కల్లు పూర్తిగా నివారించాలని బీఎస్పీ డిమాండ్ చేసింది. ఈ సమావేశంలో దాసరి ఈశ్వరయ్య, సుబ్బరాయప్ప, న్యాయవాది లక్ష్మీనారాయణ, మౌలాలి, ఎస్ఆర్ పల్లి శ్రీనివాసులు, నవీన్ కుమార్, బాబు, కొట్నూర్ గంగప్ప, బాలం గంగాధర్, శంకర్, పెద్దన్న, ముని, రవికుమార్, నడిపి వెంకటరాముడు, తిప్పయ్య తదితరులు పాల్గొన్నారు

# దళిత ఉద్యోగులపై కక్ష సాధింపు చర్యలు ఆపాలి

**- జిల్లా కలెక్టర్ కు దళిత, గిరిజన సంఘాల విజ్ఞప్తి**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న దళిత ఉద్యోగుల పై వివక్షత, కక్ష సాధింపు చర్యలను మాను కోవాలని సోమవారం జిల్లా కలెక్టరు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ కు దళిత, గిరిజన సంఘాల నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గుమ్మఘట్ట మండలం ఎంఈఓ 2 డాక్టర్. హెచ్ రామచంద్ర, ఐసిడిఎస్ పిడి ఎమ్. నాగమణిలకు షోకాజ్ నోటీసులు ఇచ్చి .. ఎవరో తీసుకోకుండా.. ఇద్దరు అధికారులను .. పూర్తిస్థాయి విచారణ లేకుండా.. అగ్రకులాల అధికారులకు ఒత్తిళ్లతో . సస్పెన్షన్ విధించడం దారుణమన్నారు. ఈ ఇద్దరు దళిత అధికారులపై సస్పెన్షన్ వెంటనే ఎత్తివేయాలని .. తిరిగి పోస్టింగ్ లు ఇవ్వాలని .. దళిత గిరిజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు కెపి నారాయణస్వామి, నేరేమెట్ల ఎల్లన్న, మండల రమేష్, చిన్న పెద్దన్న, నాగేష్, బంగి ఓబులపతి రామాంజనేయులు, సా కే చిరంజీవి, ఎస్కేప్ తిరుపాల్, రమణ, చెన్నంపల్లె ఓబులేసు, ఉజ్వల్ రామ్ తీర్థ, వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ సెక్రటరీ పై ఇన్కమ్ టాక్స్ విజిలెన్స్ ఎంక్వైరీ వేయాలని డిఆర్ఓ కు వినతిపత్రం ఇచ్చిన అవినీతి నిరోధక శాఖ రాష్ట్ర అధ్యక్షుడు రోషన్...



**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా విద్యుత్ శాఖ లో సీనియర్ అసిస్టెంట్ రెవెన్యూ సెక్షన్ సర్కిల్ ఆఫీస్ లో పనిచేస్తున్న డి రాఘవేంద్ర హర్ష రీజినల్ సెక్రెటరీ 327 మరియు విద్యుత్ ఉద్యోగులపరపతి సంఘం సొసైటీ సెక్రటరీగా పని చేస్తున్నాడు .. ఇతను విధుల్లో ఎప్పుడైతే చేరాడో అక్కడినుండి ఈరోజు వరకు అతనిపైన ఉన్న ఆస్తులు ఎంక్వయిరీ జరిపితే ఇతనికి ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయని, 327 యూనియన్ ని అడ్డం పెట్టుకొని అదే విధంగా కాకుండా సొసైటీ సెక్రటరీ అనే పోస్ట్ కి అడ్డం పెట్టుకుని ఒకరి పేరు పెట్టి ఇంకొకరి పైన లోన్లు ఇప్పించి అందరిని బుట్టలుగేసుకుంటాడు. ఇతని చూడడానికి చాలా మంచి వ్యక్తిలా ఉంటాడు కానీ చేసే పనులన్నీ చెప్పుకో రాని పనులు చేస్తుంటాడు. గతంలో వైసిపి గవర్నమెంట్ లో హవా నడిపించిన వ్యక్తి. మరి ఇప్పుడు టిడిపి గవర్నమెంట్ వచ్చిన ఇతనే హవా నడుస్తా ఉన్నది ఏమిటి ఈ కారణం. గతంలో ఇతనిపైనా చాలా ఆరోపణలు చేసినారు. గతంలో డైరెక్టర్ మీటింగ్ లో జరిగేటప్పుడు ఎవరైతే ఇతని పైన ఎదురు చెబుతారు వాళ్ళకి అంతం చేసే వరకు వదిలిపెట్టడు ఈ రాఘవేంద్ర హర్ష. వీరి కుటుంబ సభ్యులు ఆధార్ కార్డు బయటికి తీస్తే బ్యాంక్ అకౌంట్లో, ఫోన్ పేలు, వీరి బంధువులు పైన అక్రమంగా సంపాదించి పెట్టిన ఆస్తులు అప్పట్లో ఉన్న ఆస్తి అంతా ఇప్పట్లో ఉన్న ఆస్తి ఎంత నిజాలు బయటకు వస్తాయి. ఇతని పైన ఉన్న బ్యాంక్ అకౌంట్ స్టేట్మెంట్లు ఇతని ఇంటి వారిపైన బ్యాంక్ అకౌంట్ స్టేట్మెంట్లు ఇతని ఫోన్ పే లో అక్రమంగా వచ్చిన డబ్బును మరియు ఇతను పైన ఆస్తులు అన్ని ఇన్కమ్ టాక్స్ మరియు విజిలెన్స్ వారు తనిఖీ చేస్తే నిజాలు బయటపడతాయి..సొసైటీలో అన్ని రికార్డ్స్ తారుమారైనాయి అని ఉద్యోగస్తుల భావన. గతంలో ఇతని పైన ఆరోపణలు వచ్చినప్పుడు ఇన్కమ్ టాక్స్ అధికారులకు ముడుపులు అందించి మభ్య పెట్టాడు. అందుకు వాళ్లు రావడం లేదు తనిఖీ చేయడానికి. ఇప్పుడు కోఆపరేటివ్ సొసైటీ వాళ్ళు ఇన్కమ్ టాక్స్ అధికారులు ఈడి అధికారులు ఇప్పుడు వీరంతా కలిసి సొసైటీ పైన కన్నేస్తే అన్ని కోణంలో బయటకు వస్తాయి నిజ నిజాలు. ఇది అక్కడున్నా డిపాజిటర్లకి అందరికీ తెలుసు ఆ సభ్యులకు.. రాఘవేంద్ర హర్ష సెక్రెటరీ పై రాష్ట్ర అధ్యక్షులు యాంటీ కరప్షన్ క్రైమ్ హ్యూమన్ ప్రొటెక్షన్ వారు, మానవ హక్కుల సంఘం వారు, ఎమ్మార్పీఎస్ నేతలు, మరియు ఇతర సంఘ నాయకులు ఈరోజు జిల్లా కలెక్టర్ కార్యాలయం గ్రీవెన్స్ లో డిఆర్ఓ గారికి వినతి పత్రం అందజేశారు ఆయన సానుకూలంగా స్పందించి యాక్షన్ తీసుకుంటామని తెలియజేశారు. గతంలో కూడా సూపరిండెంట్ ఇంజనీర్ ఏపీ ఎస్పీడీసీఎల్ వారికి కూడా వినతిపత్రం అందజేశారు. ఆయన కూడా ఏపీ టీఎస్ విజిలెన్స్ కి రాస్తానని తెలియజేశారు.ఈ రాఘవేంద్ర హర్ష 327 నాయకుడికి దళితులంటే చాలా చిన్న చూపు. ఎందుకంత అహంకారము. డబ్బు ఉన్న పొగుడుతో నా ఆ డబ్బునే కరిగిస్తే పుట్టగతులు ఉండవని ఉండవని మహిళలు ఉద్యోగస్తులు చెప్పువచ్చారు.

## పరుగు పందెంలో రాష్ట్ర స్థాయికి ఎంపికైన శశిధర్



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** జిల్లా స్థాయి అథ్లెటిక్ టోర్నమెంట్లో ఎస్ జి ఎఫ్ జిల్లా సెలక్షన్స్ లో కనేకల్ గురుకుల విద్యార్థులు అయినటువంటి శశిధర్ ఎనిమిదవ క్లాస్ విద్యార్థి మరియు హర్షవర్ధన్ 9వ క్లాస్ విద్యార్థి జిల్లా స్థాయి సెలక్షన్లో పాల్గొని 600 ఏంటిఎస్ పరుగు పందెంలో శశిధర్ రెండవ ప్లేస్ సాధించడం జరిగినది. 400 ఏంటిఎస్ పరుగు పందెంలో హర్షవర్ధన్ మూడవ ప్లే సాధించడం జరిగినది. రెండవ ప్లేస్ వచ్చినటువంటి శశిధర్ రాష్ట్ర స్థాయికి సెలెక్ట్ కావడంతో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేశారు.

## సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ పరీక్షల నుండి మినహాయించాలి - ఎస్టియు డిమాండ్



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండలం నందు "సమస్యల సేకరణ–సభ్యత్వ నమోదు" కాలువపల్లి, జీడిపల్లి, కోనంపల్లి, రామ సాగరం, అంకంపల్లి, దుద్దేకుంట, తగ్గుపర్తి, బెలుగుప్ప తదితర పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టబడినది. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సమస్యలపై జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రామాంజనేయులు మాట్లాడుతూ ఇన్ సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులు, పదవీ విరమణ ఐదు సంవత్సరాలు పై బడి ఉన్న వారికి 2010 సెప్టెంబర్ 30 లోపల రిక్రూట్ అయిన వారికి టెట్ పరీక్ష తప్పని సరి అని సుప్రీం కోర్టు సూచించిన మేరకు ఈ నిర్ణయాన్ని సంఘ రాష్ట్ర నాయకులకు తెలియ చేసి ఉపాధ్యాయుల పక్షాన నిలబడి కోర్టు ద్వారా ఉపాధ్యాయులకు మినహాయింపు చేయాలని కోరడమైనది. పెండింగ్ లో ఉన్న నాలుగు డిఎ లు, పిఆర్సి ప్రకటనకు ఆలస్యం అవుతున్న నేపథ్యంలో ఐఆర్ 30శాతం ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడమైనది. బదిలీ పొంది రిలీవ్ కాని ఉపాధ్యాయులను తక్షణమే రిలీవ్ చేయాలి. రిలీవ్ చేయని పక్షంలో సంఘ పక్షాన పోరాటం చేస్తామని తెలపడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎస్ టి ఐ జిల్లా కార్యదర్శి జీ మల్లికార్జున, ఎస్ టి యు జిల్లా నాయకులు వి రామకృష్ణ, ఆర్ నాగేంద్ర, టి గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

### -తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక జిల్లాలో ఆటోలను నడుపుకుని జీవిస్తున్న డ్రైవర్లందరికి ప్రభుత్వం ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.రాజారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం అనంతపురము తహశీల్దార్ కార్యాలయం వద్ద జిల్లా ఆటో డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆటోడ్రైవర్లు ధర్నా నిర్వహిం చారు. ముఖ్య అతిథిగా రాజారెడ్డి హాజరై ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతూ చదువుకున్న ఉద్యోగాలు రాక, వ్యవసాయంలో గిట్టుబాటు లేక నగరానికి వచ్చి అద్దె ఇళ్లల్లో ఉంటూ ఆటో డ్రైవరుగా మారితే ఓకవైపు ర్యాపిడో లాంటి ఆన్లైన్ సంస్థలు,మారో వైపు ప్రభుత్వ ఉచిత బస్సు పథకం వలన ఉపాధి కోల్పోతున్నారు.కుటుంబ పోషణ, పిల్లల చదువులు,ఇళ్ల అద్దెలు కట్టలేక దుర్భర జీవితాలు గడుపుతున్నారని, అధికారంలోకి వచ్చిన ప్రతి పార్టీ నాయ కులు ప్రభుత్వ భూములను కాజేసే పనిలో ఉన్నారు తప్ప.. ఆటో డ్రైవర్లకు ఇళ్ల స్థలాలు కేటాయించడం లేదన్నారు. ఇళ్ల స్థలాల కోసం ధరఖాస్తు చేసుకుని ఏళ్ల తరబడి కార్యాలయాలు చుట్టు తిరుగుతున్నా స్పందన లేదని, వెంటనే ఇళ్ల స్థలాలు మంజూరు చేసి పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భూపోరాటానికి సిద్ధమవుతామని హెచ్చరిం చారు. అనంతరం తహశీల్దార్ కుమర్ మోహన్ కుమర్కు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్, నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు,ఆటో డ్రైవర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజు,జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి కృష్ణానాయక్,నగరఅధ్యక్షులు దుర్గాప్రసాద్, నాయకులు రమేష్, నరేంద్ర, నరసింహ,నాగరాజు,రఘు,హస్మత్ బి,అఖిల్, కేశవ, కాసెప్ప, నాగభూషణ, శ్రీనివాసులు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సకాలంలో రేషన్ సరుకులు పంపిణి చేయాలి

### -తహశీల్దార్కు సీపీఐ నాయకుల విజ్ఞప్తి




**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంత పురము రూరల్ మండల వ్యాప్తంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు సకాలంలో రేషన్ సరుకులు పంపిణి చేయాలని సీపీఐ మండల కార్యదర్శి జి.నరేష్ ఆధ్వర్యంలో సోమవారం అనంతపురము మండల తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో తహశీల్దార్ మోహన్ కుమర్కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ జిల్లాలో అతిపెద్ద మండలమైన రూరల్ మండలంలోని 230 రేషన్ షాపులు ఉన్నాయని, ప్రతి నెల 1వ తేదీ నుంచి గ్రామాలల్లో ప్రభుత్వ చౌక దాన్య షాపుల డీలర్ల ద్వారా ప్రజలకు రేషన్ సరుకులు పంపిణి జరిగేదని, ప్రస్తుత నెలలో దాదాపు 3వ తేదీ గడుస్తున్నా షాపులకు రేషన్ సరుకులు చేరక.. పంపిణి జరగకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారులను అడిగితే ఎల్ఎంఎస్ పాయింట్ల నుండి రేషన్ సరుకులు సరఫరా చేసే స్టేజ్ కాంట్రాక్టర్ బిల్లులు రాకపోవడంతో..వాహనాలు పంపడం లేదని చెబుతున్నారని, ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా రేషన్ సరుకులు సరఫరాను నిలిపివేసిన కాంట్రాక్టర్పై చర్యలు తీసుకుని, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా రేషన్ను పంపిణి చేయాలని తహశీల్దార్ను వారు కోరారు. తహశీల్దార్ స్పందిస్తూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి దుర్గాప్రసాద్, ఏఐవైఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి ధనుంజయ, సీపీఐ నాయకులు వెంకటరాముడు, జీవి వెంకటేసులు, రాజు, రెడ్డప్ప, గోవిందు, అజయ్, ఆదినారాయణ, అక్కులన్న, కుళ్లాయప్ప, అంజి, మంజు, తదితరులు పాల్గొన్నారు.

## కనుల పండువగా ధ్వజస్తంభ ప్రతిష్టాపన

### ధర్మకర్త గాజుల విజయ్ కుమార్





**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనుల పండుగగా శ్రీ కళేశ్వర స్వామి దేవాలయం నందు ధ్వజస్తంభ ప్రతిష్టాపన జరిగిందని ఆలయ ధర్మకర్త గాజుల విజయ్ కుమార్ తెలిపారు. కణేకల్ మండలం మల్యాం గ్రామంలో శ్రీ కల్లేశ్వర స్వామి ద్వాజస్తంభ కార్యక్రమంలో శ్రీ మూర్తుంజయస్వామి శ్రీ వీరభద్ర స్వామి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే మేళ తాళాలతో వేదవతి హగిరి వద్ద గంగపూజ నిర్వహించి గంగ జలమును దేవాలయానికి తీసుకొచ్చారు. ధ్వజస్తంభ ప్రతిష్టాపన సాయంత్రం వేద పండితులచే వివిధ హెూమాలు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం రెండు రోజులపాటు ఆదివారం సోమవారం నిర్వహించారు. ఈ దైవ కార్యమునకు గ్రామ పెద్దలంతా ఎంతో భక్తి శ్రద్ధలతో సహకరించి విజయవంతం చేశారని ఆలయ ధర్మకర్త గాజుల విజయకుమార్ తెలిపారు.

## రెండవ రోజు కొనసాగిన సిఐటియు జిల్లా 10వ మహాసభ

**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం పట్టణంలో నంది సర్కిల్ లో అంబేద్కర్ భవన్ లో ఏర్పాటు చేసిన సీఐటీయూ 10వ జిల్లా మహాసభ ఈ సందర్భంగా కార్మికులకు సంబంధించిన అనేక సమస్యల పైన తీర్మానాలు చేశారు. ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి రమణ హాజరై కార్మిక, కర్షక ఐక్యతతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను అనుసరిస్తున్న ఉద్యోగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్యంగా పోరాడుదాం అని సౌహార్ద అని పేర్కొన్నారు. అనంతరం మహాసభను ఉద్దేశించి సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్పొరేట్ ప్రయోజనాల కోసం కార్మికుల హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తోందన్నారు. కార్మికుల పనిగంటలను పెంచుతూ కార్మికుల శ్రమను కంపెనీలకు కట్టబెడుతుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ, ప్రభుత్వ ఉద్యోగాల సంఖ్యను కుదిస్తూ




కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పేరుతో వెట్టి చాకిరి చేయిస్తున్నారని విమర్శించారు. అనంతరం ఏకగ్రీవంగా 43 మందితో జిల్లా కమిటీ 16మందితో ఆఫీస్ బేరర్స్ ఎన్నికయ్యారు. నూతన జిల్లా కమిటీలో జిల్లా అధ్యక్షులుగా జడ్పీ శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా జివిఎల్ నరసింహులు, జిల్లా కోశాధికారిగా లక్ష్మీనారాయణ ఉపాధ్యక్షులుగా ఈఎస్ వెంకటేష్, దిల్షాద్, సిఎస్ శ్రీదేవి, పెదపల్లి బాబా, ఉషారాణి, అయూబ్ ఖాన్, ముత్యాలు కార్యదర్శులుగా సాంబశివ, రాము, వి శ్రీదేవి, సౌభాగ్య, పైపల్లి గంగాధర్, బాబ్జాన్ మరియు 27మందితో జిల్లా కమిటీ ఏర్పాటు చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ.. రచ్చబండ కార్యక్రమం

**తనకల్లు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఈతోడు, బాలసముద్రం, పంచాయ తీలతో పాటు స్థానిక సంజీవరెడ్డి మిషన్ వద్ద సోమవారం రచ్చ బండ కార్యక్రమం నిర్వహించి, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త బి.ఎస్. మక్బూల్ మాట్లాడుతూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని పక్కన పెట్టి ప్రతిపక్ష నాయకులను ఇబ్బంది పెట్టే పనిలో నిమగ్నమైందని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్ర ప్రజల ఆర్థిక, సామాజిక అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని, ముఖ్యంగా వైద్య విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని రాష్ట్రవ్యాప్తంగా 17 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేయడానికి పూనుకున్నారని తెలిపారు. వాటిలో ఏడు ఇప్పటికే ప్రారంభమయ్యాయని, మిగతావి 90 శాతం పనులు పూర్తయ్యాయని గుర్తు చేశారు. అయితే ప్రభుత్వం ఆ కాలేజీలను పూర్తి చేయకుండా ప్రైవేటీకరణ వైపు మళ్లడం అత్యంత అన్యాయమని, దీని వల్ల సాధారణ ప్రజలకు వైద్య విద్య అందుబాటులో ఉండదని, విద్యార్థులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని వ్యతిరేకిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించి, ఈ నెల 24న రాష్ట్ర గవర్నర్‌కి విన్నవించేందుకు సిద్ధమవుతున్నామని తెలిపారు. ప్రజలందరూ ఇందులో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ అశోక్ వర్ధన్ రెడ్డి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, సీనియర్ నాయకులు భక్తవత్సల రెడ్డి, కొండ మల్లి కార్జున, కొండకమర్ల ముస్తఫా, సంజీవరెడ్డి, సర్పంచ్ రామచంద్రారెడ్డి, ఎంపీటీసీ హిమదర్ రెడ్డి, అబ్దుల్ కలాం, జంగం రెడ్డి, నందిగానిపల్లి రమణారెడ్డి, రెడ్డి పీరా, హేమ శేఖర్ రెడ్డి, ప్రకాష్, హరినాథ్, ఆయూబ్, బాలసముద్రం మాజీ సర్పంచ్ భర్త శంకర, సూర్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప భక్తుల సంఘం మండల అధ్యక్షుడిగా వడ్డే ఎర్రిస్వామి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అఖిల భారత అయ్యప్ప భక్తుల సంఘం అనంతపురం మండల శాఖ అధ్యక్షుడిగా వడ్డే ఎర్రి స్వామిని నియమించినట్లు ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు అడ్వకేట్ వాండ్రాసి పెంచలయ్య సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండల శాఖ అధ్యక్షుడిగా ఎన్నికైన వడ్డె ఎర్రి స్వామి మాట్లాడుతూ అయ్యప్ప భక్తుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, అఖిలభారత అయ్యప్ప భక్తుల సంఘం బలోపేతానికి కృషి చేస్తానన్నారు. తనను మండల శాఖ అధ్యక్షుడిగా నియమించిన జాతీయ అధ్యక్షుడు అడ్వకేట్ వాండ్రాసి పెంచలయ్యకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## క్రీడా పోటీలలో విజయ దుందుభి మోగించిన “రెయిన్బో ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** ఇటీవల మండల స్థా యిలో జరిగిన క్రీడా పోటీలలో రెయిన్బో ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు అద్భు తమైన విజయం సాధించి, మండల స్థాయి నుంచి డివిజన్ లెవెల్ కు ఎంపిక కావడంపై మరోసారి రెయిన్బో ఇంగ్లీష్ మీడియం పాఠశాలను విద్యలోనే కాకుండా క్రీడలలో కూడా పాఠ శాల పేరును ప్రథమ స్థానంలో నిలిచినట్లు పాఠశాలప్రధానోపాధ్యాయులు యం. జయసింహారెడ్డి ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడు తూ కఠోర శ్రమ, అంకి తభావం, అసాధా రణమైన ప్రతిభకు ఈ విజయం ఒక తార్కాణమన్నారు. మీరు ప్రదర్శించిన అంకితభావం,పట్టుదల, జట్టు స్ఫూర్తి అందరికీ స్ఫూర్తిదా యకం మీరు కేవలం పాఠశాలకు మాత్రమే కాకుండా మీ కుటుం బాలకు మీతోటి విద్యార్థులకు గర్వ కారణంగా నిలిచారని ఇలాంటి విజయాలను మీ భవిష్యత్తులో మరెన్నో సాధించి మంచి పేరు ప్రఖ్యా తలు గడించాలని పేర్కొన్నారు. ఇంతటి విజయం ప్రముఖ పాత్ర పోషించిన పాఠ శాల వ్యాయామ ఉపా ధ్యాయుడు రాకేష్ ను ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయ సిబ్బంది అభినందిస్తూ హర్షం వ్యక్తం చేయడం జరిగింది. డివిజన్ లెవెల్ కి ఎంపికైన మా విద్యార్థినీ విద్యార్థులు బాలికలు అండర్ -17 ఖోఖో విభాగంలో వై. జాహ్నవి, జి. మైత్రి,బి. ఉషారాణి, ఎస్.లేఖ్యశ్రీ (9వత రగతి), ఎస్. వర్ష ,5 మంది బాలికలు ఎంపిక అయ్యారు. కబడ్డీ అండర్ -14 విభాగంలో పి. శ్రీదేవి (9వతరగతి) ఎంపికయ్యారు. ఖోఖో అండర్ -14 విభాగం లో సి.హర్షిత (8వ తరగతి)ఎంపిక అయ్యారు. అథ్లెటిక్స్ విభాగం అండర్ -17 100 మీ రన్నింగ్ విభాగంలోవై. జాహ్నవి (పదవ తరగతి) ఎంపిక య్యారు. అండర్ -17 జావెలిన్ త్రో విభా గంలో ఆర్. గోపిక (10 తరగతి) ఎంపిక య్యారు. అండర్ -17 లాంగ్ జంప్ విభాగం లో ఆర్.గోపిక ఎంపికయ్యారు. అండర్ -17 షార్ట్ పుట్ విభాగంలో వై. తన్మహి (పదవ తరగతి) ఎంపిక అయ్యారు. బాలురుఅండర్ - 17 ఖోఖో విభాగంలో ఏ .గౌతమ్ రాయల్ (పదవ తరగతి), ఎస్ .మనోజ్ కుమార్ రెడ్డి (పదవ తరగతి), వై.ధీరజ్ కుమార్ రెడ్డి (పదవ తరగతి), ఎం.మోహన్ నాయక్ (పదవ తరగతి), సి.చేతన్ రెడ్డి (పదవ తరగతి) 5 మంది బాలురు ఎంపిక అయ్యారు. అండర్ - 17 బ్యాడ్మింటన్ వై. రత్నశేఖర్ రెడ్డి (పదవ తరగతి)



జి. చంద్రమౌళి (పదవ తరగతి) విభాగంలో ఇద్దరు ఎంపికయ్యారు. అండర్ - 17 చెస్ విభాగంలో బి. యశ్వంత్ నాయు డు (పదవ తరగతి) ఎంపికయ్యారు. అండర్ - 17 కబడ్డీ విభాగంలోఏ. గౌతమ్ రాయల్(పదవ తరగతి),అండర్ - 14 కబడ్డీ విభాగంజి. వెంకట్ రెడ్డి (8వ తరగతి), అథ్లెటిక్స్ విభాగంఅండర్ - 17 100 మీటర్స్ రన్నింగ్ లో ఎ. గౌతమ్ రాయల్ (పదవ తరగతి) ఎంపిక కావడం జరిగింది. అండర్ -17 200 మీటర్స్ రన్నింగ్ విభాగంలోబి.యశ్వంత్ నాయుడు (పదవ తరగతి) ఎంపిక అయ్యారు. అండర్ - 17 జావెలిన్ త్రో విభాగంలో ఎస్.మనోజ్ కుమార్ రెడ్డి (పదవ తరగతి) ఎంపికయ్యారు. అండర్ -17 లాంగ్ జంప్ విభాగంలో బి. యశ్వంత్ నాయుడు (పదవ తరగతి) ఎంపిక కావడం జరిగింది. మండల స్థాయి లో అండర్ -17 ఖోఖో విభాగంలో విజేతలుగ వై. జాహ్నవి (పదవ తరగతి), జి. మైత్రి (పదవ తరగతి) బి. ఉషారాణి (పదవ తరగతి) ఆర్. గోపిక (పదవ తరగతి)జె. గాయత్రి (పదవ తరగతి)ఎ .వాణిశ్రీ (పదవ తరగతి) ఎం .పల్లవి (పదవ తరగతి) ఎస్. వర్ష (తొమ్మిదవ తరగతి) ఎస్. లేఖ్య శ్రీ (తొమ్మిదవ తరగతి)మండల స్థాయి లో అండర్ -17 బాలురు ఎ. గౌతమ్ (పదవ తరగతి)ఎస్. మనోజ్ కుమార్ రెడ్డి (పదవ తరగతి) ఎం. మోహన్ నాయక్(పదవ తరగతి) బి. యశ్వంత్ నాయుడు పదవ తరగతి, సి .చేతన్ రెడ్డి ( పదవ తరగతి) వై.ధీరజ్ కుమార్ రెడ్డి (పదవ తరగతి)ఎన్. జగన్ ( 9వ తరగతి) . ఎం.నిఖిల్ (పదవ తరగతి) బి తేజేశ్వర్ రెడ్డి (10వ తరగతి) విజేతలుగా నిలిచారు.

## ఉచిత వాస్తు సలహాలకు ప్రజల నుండి విశేష స్పందన

### -ప్రముఖ వాస్తు పండిట్, ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు ధనుంజయ స్వామి.

**మడకశిర, మేజర్ న్యూస్:** స్థానిక పట్టణ పరిధిలో ఉన్న శ్రీ భూమా నంద ఆశ్రమంలో సోమవారం నిర్వహించిన ఉచిత వాస్తు సలహాలకు ప్రజల నుండి విశేష స్పందన లభించిందని ప్రముఖ వాస్తు పండిట్, ఆశ్రమ వ్యవస్థాపకులు ధనుంజయ స్వామి తెలిపారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ, ప్రతినెల మూడవ తేదీన ప్రజలకు ఉచిత వాస్తు సలహాలను అందిస్తామన్నారు. ఈ ఉచిత వాస్తు సలహాలకు కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ వాస్తు సమస్య లను పరిష్కరించుకుని వెళతారన్నారు. సూదురా ప్రాంతాలనుండి వచ్చిన ప్రజలకు ఆథిత్యం అందచేస్థామన్నారు. అదేవిధంగా ఆశ్రమంలో నిరంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని ధనుంజయ స్వామి






తెలిపారు.. ఈ కార్యక్రమంలో ప్రజలు, భక్తాదులు, ఆశ్రమ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి మార్గదర్శకుడు డాక్టర్ ముక్తియార్ బాష

**తనకల్లు, మేజర్ న్యూస్:** తనకల్లు మండలంలో గ్రామాభివృద్ధికి మార్గ దర్శకుడిగా నిలుస్తు న్నారు డాక్టర్ ముక్తీయార్ భాష. పలు గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల ఆదరణ పొందుతున్నారు. ముఖ్యంగా గిరిజనుల విద్య, వైద్య రంగాలకు ఆర్థిక సహాయాలు అందించడంతో పాటు విద్యుత్ సదు పాయాల కల్పన, ఆలయాల నిర్మాణం, రోడ్డు మరమ్మత్తులు వంటి పలు సేవా కార్యక్ర మాలు నిర్వహిం చారు. నడిమి కుంటపల్లి, రత్నగిరి, సుబ్బరాయునిపల్లి గ్రామాల మీదుగా చాకి వేలకు వెళ్లే మట్టి రోడ్డు ను నిర్మించాలని గ్రామస్తులు చేసిన విజ్ఞప్తి చేశారు. స్పందించిన ఆయన ఎన్నికల ముందు హామీ ఇచ్చి ఎన్నికల తరువాత కేవలం పది రోజుల్లోనే మాట నిలబెట్టుకున్నారు. రెండు జెసిబీ లు, నాలుగు ట్రాక్టర్ల సాయంతో సుమారు రూ.4 లక్షల వ్యయం తో రెండు కిలోమీటర్ల పొడవున రోడ్డు నిర్మాణాన్ని స్వయంగా పర్యవేక్షించి పూర్తి చేశారు. రోడ్డు పనుల సమయంలో కొందరు స్థానిక వైసీపీ నాయకులు వ్యక్తిగత భూముల కారణంగా అడ్డంకులు కల్పించినప్పటికీ.. డాక్టర్ ముక్తీయార్ భాష వెను కడుగు వేయకుండా పనిని



విజయవంతంగా పూర్తి చేశారు. ఈ రహదారి వలన గ్రామ ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడి, వ్యవసాయ పంటల రవాణా సులభతరం అయినట్లు స్థానికులు తెలిపారు. ఇక ఇటీవల కొందరు వ్యక్తులు ఈ రోడ్డుపై కొంత మట్టి వేసి తామే నిర్మించిం చామని అసత్య ప్రచారం చేయడం పట్ల ముక్తీయార్ భాషా యువత తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. “ప్రజల సౌకర్యం కోసం నిజంగా కష్టపడ్డ నాయకుడికి గుర్తింపు దక్కకపోవడం బాధాకరం” అని వారు పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న డాక్టర్ ముక్తీయార్ భాష నిజమైన ప్రజాసేవకుడని గ్రామస్థులు ఆయనను కీర్తిస్తున్నారు.

## మార్కెట్ యార్డు సదుపాయాలను సద్వినియోగం చేసుకోండి : పూల శివప్రసాద్ పిలుపు

**కొత్తచెరువు, మేజర్ న్యూస్:** రోడ్లపై ధాన్యం ఆరబోయడం ప్రమాదకరం, కావున రైతులందరూ కొత్తచెరువు మార్కెట్ యార్డులో కల్పించిన ఉచిత సౌకర్యాలను వినియోగించుకోవాలని పుట్టపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్ రైతులకు విజ్ఞప్తి చేశారు. సోమవారం కొత్తచెరువు తేరు వద్ద రోడ్డుపై ఆరబోసిన వరి ధాన్యాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోడ్ల మీద ధాన్యం ఆరబోయడం వల్ల వాహనాలు తిరుగుతున్నప్పుడు రైతులు ప్రమాదాల బారిన పడే అవకాశాలు ఉన్నాయని, అలాగే ట్రాఫిక్ కు కూడా అంతరాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే, రైతులు తమ ధాన్యాన్ని నిల్వ ఉంచుకోవడానికి మరియు ఆరబోసుకోవడానికి కొత్తచెరువు మార్కెట్ యార్డులో ఉచితంగా సౌకర్యాన్ని కల్పిస్తున్నామని, వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యార్డులో



ధాన్యాన్ని నిల్వ ఉంచుకుంటే సురక్షితంగా ఉంటుందని ఆయన తెలిపారు. రైతుల సంక్షేమమే పరమావధిగా తమ కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, రైతులు క్షేమంగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని పూల శివప్రసాద్ తెలిపారు. మున్ముందు రైతుల కోసం వసతి సౌకర్యాలు, జీవాల కోసం నీటి తొట్టెలు లాంటి మరెన్నో సదుపాయాలను మార్కెట్ యార్డులో కల్పిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ?ఈ కార్యక్రమంలో జనసేన ప్రధాన కార్యదర్శి హనుమంతు నాయక్ , మార్కెట్ యార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి వచ్చారు.. వెళ్లారు..

◆ కదిరి నియోజకవర్గానికి ఒరిగింది శూన్యం

◆ వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పూల శ్రీనివాసులురెడ్డి



**కదిరిటౌన్, మేజర్‌న్యూస్ :** ఈ నెల 1న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తలుపుల మండలంలోని పెద్దన్నవారిపల్లికి ఫించన్ల పంపిణీ పేరుతో వచ్చారని, ముఖ్యమంత్రి పర్యటనతో కదిరి నియోజకవర్గానికి, తలుపుల మండలానికి ఒరిగిందేమీ లేదని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పూల శ్రీనివాసులురెడ్డి విమర్శించారు. సోమవారం పట్టణంలోని పూల నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్దన్నవారిపల్లికి రావడం సంతోషమని, కానీ గతంలో మాజీ ముఖ్యమంత్రి జలగం వెంకటరావు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డిలు సైతం వచ్చారన్నారు. వైఎస్ఆర్ మా మండలానికి వచ్చినప్పుడు ప్రతి ఒక్క గ్రామం వద్ద బస్సును ఆపి, ప్రజలు సమస్యలు తెలుసుకోవడంతో పాటు విరివిగా ఇందిరమ్మ ఇల్లు, గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించేలా కృషి చేశారన్నారు. కానీ సీఎం చంద్రబాబు పర్యటనపై గ్రామాల ప్రజలను విచారిస్తే ఆయన పర్యటనతో ఒరిగిందేమీలేదని విమర్శలు చేస్తున్నారన్నారు. చంద్రబాబు వచ్చి ఎవరికీ ఫించన్లు ఇచ్చారంటే..ప్రస్తుతం పించన్లు వస్తున్న వారికే ఇచ్చారని, ఒక్క కొత్త ఫించన్ ఇచ్చారా? అంటూ ప్రశ్నించారు. గత ఎన్నికల సమయంలో 50 ఏళ్లు నిండిగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల మహిళలకు ఇస్తామని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చి 18 నెలలు అయినా ఒక్క ఫించన్ అయినా ఇచ్చారా? అన్నారు. నియోజకవర్గంలో చాలా మందికి ఫించన్లు తొలగించారన్నారు. 18-50 ఏళ్ల లో మహిళలకు నెలకు రూ. 1500 ఇస్తామన్న హామీ ఏమైందని, నిరుద్యోగ భృతి ఏమైంది..మూడు సిలెండర్ల అంటూ చెప్పారని నేటికీ కూడా లబ్దిదారుల ఖాతాల్లో సబ్సిడీని వేయలేకపోతున్నారని విమర్శించారు. సమావేశంలో నాయకులు పరికి సాధిక్ పాల్గొన్నారు.

## ఎస్ ఎల్ ఎన్ ఫ్రెష్. మార్ట్ ను ప్రారంభించిన తెదేపా శ్రేణులు

**అమరాపురం మేజర్ న్యూస్ నవంబర్ 03:** స్థానిక మండల కేంద్రంలో మాజీ హేమ మండల అధ్యక్షురాలు లక్ష్మీదేవి వారి ఎస్ మార్ట్ను రాష్ట్ర వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ మరియు మండల కన్వీనర్ కృష్ణమూర్తి వారి సన్నిహితులతో కలిసి షాపును ప్రారంభించారు. ఇప్పుడు మాట్లాడుతూ మండలాల్లోని ప్రజలు ఎస్ ఎల్ ఎన్ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో ప్రెసిడెంట్ గణేష్, నాగవనపల్లి మంజునాథ్, దేవగనపల్లి మంజు యాదవ్, డీలర్ సంఘం అధ్యక్షులు బంగారు పాలెం తిప్పేస్వామి, డీలర్ సంఘం ఉపాధ్యక్షులు స్టూడియో హనుమంతరాయ, సర్పంచ్ ధనుంజయ, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చంద్రశేఖర్ గుప్తా, కో కన్వీనర్ చెన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జీపు యాత్ర

### ప్రారంభించిన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసన్న కుమార్

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** జిల్లాలో నెలకొన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఐదు రోజులపాటు జీపు యాత్ర నిర్వహించనున్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసన్నకుమార్ హాజరయ్యారు. అనంతపురం నగరంలో స్థానిక టవర్ క్లాక్ వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలవేసి యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసన్నకుమార్, జిల్లా కార్యదర్శి పరమేష్, జిల్లా అధ్యక్షులు తరిమెల గిరి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించకుండా తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. ఈ జీపు యాత్ర అనంతపురంలో మొదలయ్యి గార్లదిన్నె, సింగనమల, మీదుగా తాడిపత్రి కి చేరుకుంటుందన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పాఠశాలలో సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల సమస్యలు తెలుసుకుని భవిష్యత్తులో ఆ సమస్యల పరిష్కారాలికై ఉద్యమిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లకు చార్జీలు పెంచాలని , ప్రభుత్వ జూనియర్ కళాశాలలో , పాఠశాలలో భవనాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శులు, శివ, భీమేష్, సూర్య ప్రకాష్, వంశి, హరూర్ రషీద్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు విజయ్, జయవర్ధన్, ఓము తదితరులు పాల్గొన్నారు.




# పిజిఆర్ఎస్ అర్జీలను వేగంగా పరిష్కరించాలి

### ప్రతి నెల మొదటి సోమ వారం కోర్టు కేసులు
### జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ
### పి జి ఆర్ ఎస్ కు 435 అర్జీలు ..



**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్:** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆర్జీలను స్వీకరించారు. జాయింట్ కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్,డిఆర్ఓఏ.మాలోల, డిప్యూటీ కలెక్టర్ ఆనంద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 435 ఆర్జీలను స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలనువేగంగాపరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు నిర్ణీత గడువులోపు పరిష్కారం చూపించాలన్నారు.అర్జీలను నాణ్యతతోపరిష్కరించాలన్నారు. సీఎం పేషీ, మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలు ఇతర ప్రతినిధులు సిఫారసు చేసిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. అంతకుముందు డిఆర్ఓ మలోలా మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న అన్ని కోర్టు కేసులను పూర్తిచేసే విధంగా ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా కంటెంట్, లోకాయుక్త, కోర్టు ఫైలింగ్ అంశాలపై సంబంధిత శాఖ అధికారులు దృష్టిని సారించి వాటిని సత్వరమే పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి నెల మొదటి సోమవారం నాడు కోర్టు కేసుల విషయాలను పరిశీలించడంజరుగుతుందన్నారు.

# "ముగిసిన జాతీయ సేవా ప్రత్యేక శిబిరం"




**గుమ్మగట్ట ,మేజర్ న్యూస్:** కేటియస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం విభాగం 3 ప్రత్యేక శిబిరం 7వ రోజు కార్యక్రమంలో భాగంగా వాలంటీర్లు గుమ్మగట్ట మండలం 75 వీరాపురం తాండా నందు రామాలయం పక్కన అపరిశుభ్ర ప్రదేశాన్ని పరిశుభ్రం చేశారు. ఆ తర్వాత వీరాపురం మండలి అంజనేయ స్వామి కట్ట ప్రదేశానికి చుట్టుఉన్న చెత్తాచెదారాన్ని మట్టిని తొలగించి పంచాయతీ బండి నందు వేసి దాన్ని చెత్తకుప్పవైపు తీసుకువెళ్లి పడవేశారు. అనంతరం ఎంపీపీ స్కూల్ నందు ప్రత్యేక శిబిరం ముగింపు సభను ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో ప్రధానో పాధ్యాయులు శ్యాంసన్ మాట్లాడుతూ, మా స్కూల్ అంటే మా గ్రామం అని మా గ్రామం తరఫున ఎన్ఎస్ఎస్ వాలంటరీలకి ధన్యవాదాలు తెలిపారు మా స్కూల్లో ప్రత్యేక శిబిరానికి మునుపు తర్వాత స్పష్టంగా కనిపిస్తున్నదని స్కూలు ముందర భాగంలో ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించడం చిన్న విషయమేమీ కాదన్నారు అలాగే స్కూలు భవనాలు రెండింటి యందు కూడా పరిశుభ్రం చేసి చెట్టు నాటి అందంగా మంచి ఉద్యోగాలని సాధించడంలో కూడా ఉపయోగించాలని కోరారు కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ కేపీఎస్ భవిష్యత్తు కేటీఎస్ కళాశాల విద్యార్థిని విద్యార్థుల పైన ఉందన్న సత్యాన్ని గ్రహించాలని ఇక్కడ వ్యక్తులు మంచి ఉద్యోగాలని సాధించడంలో కూడా ఉపయోగించాలని కోరారు కళాశాల ప్రిన్సిపల్ యస్. శ్రీనివాసులు మాట్లాడుతూ కే.టి.ఎస్ భవిష్యత్తు కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థుల పైన ఉందన్న సత్యాన్ని గ్రహించాలని, ఇక్కడ వ్యక్తులపైన కంటే సంస్థ పైనే మంచి చెడు ఉంటాయని తెలుసుకోవాలన్నారు. ఉమ్మడి జిల్లాలోనే కాక రాయలసీమ డివిజన్లోనే అత్యధిక విద్యార్థి ప్రవేశాలు ఉన్న కాలేజీగా ఉండడం కాలేజీ గొప్పతనం అన్నారు. ఉపాధ్యాయులు అనంతరం వాలంటీర్లు ఒక సైన్యం లాగా వారిని నడిపించే నాయకుడు లాగా ఎన్ఎస్ఎస్పిఓ అంకితభావంతో పనిచేయడం ఆదర్శనీయమన్నారు. అధ్యాపకుడు గోవర్ధన్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కళాశాలకు ఈ విధంగా పేరు తెస్తున్నందుకు అభినందనలు అన్నారు. ఎన్ఎస్ఎస్ పిఓ ఎన్ఎస్ఎస్ పిఓ డి నారాయణ మాట్లాడుతూ, పాఠశాల హెడ్మాస్టరు ఇతర ఉపాధ్యాయ బృందం ఎంతో సహాయ సహకారాలు అందించడం అలాగే గ్రామ సర్పంచ్ నాగరాజు గ్రామ పెద్దపాఠశాల హెడ్మాస్టరు ఇతర ఉపాధ్యాయ బృందం ఎంతో సహాయ సహకారాలు అందించడం అలాగే గ్రామ సర్పంచ్ నాగరాజు, గ్రామ పెద్ద తిప్పేరుద్ర, సత్యనారాయణ గ్రామ ప్రజలు తదితరులు ప్రోత్సాహాలు మమ్ములను విజయవంతంగా గ్రామంలో సేవా కార్యక్రమాలు చేయడానికి ఉపయోగ పడ్డాయని అన్నారు. అనుకున్న ప్రణాళిక నిమిత్తం చేయాలనుకున్న పనులన్నీ అనుకున్న ప్రణాళిక నిమిత్తం చేయాలనుకున్న పనులన్నీ వాలంటీర్ల సేవాభావంతో శ్రమతో,సమన్వయంతో, సమైక్యంగా చేసి ఈ కార్యక్రమం ముగిస్తున్నామని అన్నారు. వాలంటీర్ల భావాలను వనిత, వేదికకు నివేదించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, పాలరాజ్, నాగరాజ రెడ్డి, ఉపాధ్యాయులు విశ్వనాథ్ మోహన్ బాబు,చిత్రయ్య,ప్రశాంత్, ఉపాధ్యాయురాలు శ్రీదేవి, విద్యార్థి నాయకుడు కుమార్ నాయక్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# హెల్త్ డిప్లమా కోర్సులకు రెండవ విడత కౌన్సెలింగ్

**అనంతపురం, మేజర్ న్యూస్, నవంబర్ 03:** డాక్టర్ కేఎస్ఆర్ గఫూర్ హాస్పిటల్ కాన్ఫరెన్స్ హాల్లో అనంతపురం హెల్త్ కేర్ ప్రొఫెషన్ కౌన్సిల్ కమిటీ లో జరిగిన పత్రికా సమావేశంలో రాష్ట్ర అలైడ్ అండ్ హెల్త్ కేర్ ప్రొఫెషనల్ కౌన్సిల్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ అబ్దుల్ రజాక్ గ ఫూర్ పాల్గొన్నారు.

ఆయన మాట్లాడుతు రాష్ట్ర వ్యాప్తంగా హెల్త్ డిప్లమా కోర్సులు ప్రభుత్వం ప్రవేటు కళాశాలలో 4500 సీట్లు కలవు ఇవి పూర్తిగా పూర్తికానందువలన మరియు రాష్ట్ర ప్రభుత్వం రెండవ కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది . ఇది 20 11 2025 వరకు తీసుకొనుటకు అవకాశం కల్పించింది. ఇంటర్మీడియట్ ఏ గ్రూపులో పాస్ అయిన వారు కూడా ఈ కోర్సులో చేరవచ్చును ఈ కోర్సులు డి ఎం ఎల్ టి, డి ఏ ఎం ఎస్, డిఎం ఎస్టీ, డి ఓ ఏ, డయాలసిస్, కార్డులిజి టెక్నీషియన్ మొదలగు 18 రకముల కోర్సులు కలవు,ఈ వృత్తి కోర్సులు ప్రభుత్వం పరంగా ప్రవేట్ పరంగా చాలా అవసరమైన వృత్తి కోర్సులు ఇవి ఈ కోర్సులను ప్రభుత్వపరంగా రాష్ట్ర ప్రభుత్వాలు దీనిని ప్రజలలోకి తీసుకొని అవగాహన కల్పించే అవసరం ఎంతైనా ఉంది, వీటిపై సరైన అవగాహన లేక విద్యార్థినీ విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ కోర్సులు చేయడంతో పిల్లలకి చక్కటి భవిష్యత్తు వారి యొక్క జీవన సరళి బాగుంటుంది. ఈ కోర్సులతో వైద్య సేవ చేయుటకు డాక్టర్ల తో పాటు సమానమైన గౌరవం సంఘములో కల్పించబడుతుంది. ఈ కోర్సుల గురించి జిల్లా అధికారులు రాష్ట్ర



అధికారులు ప్రజలకు తీసుకొనపోయి అవగాహన కల్పించాల్సిన అవసరం చాలా ఉంది కాబట్టి ప్రైవేట్ పరంగా ప్రభుత్వం పరంగా మంచి జీతాలు కూడా లభించే అవకాశం మెండుగా ఉంది. ఈ సదవకాశాన్ని పిల్లలు సద్వినియోగం చేసుకొని టెక్నికల్ మెడికల్ కోర్సులు చేసి జీవితము బంగారు బాట వేయించుకోవాల్సిందిగా కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో డాక్టర్ మమతా శ్రీ, నవ్య, పి భారతి, హారిక,జిలాన్ తదితరులు పాల్గొన్నారు



## వైసిపి సీనియర్ నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్సీ కొనకొండ్ల శివరామిరెడ్డి

కనేకల్లు, మేజర్ న్యూస్ : కణేకల్ మండల కేంద్రంలోనీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కలేకుర్తి జయరాం రెడ్డి హార్ట్ ఆపరేషన్ చేయించుకొన్న సందర్భంగా సోషల్ మీడియా ద్వారా విషయం తెలుసుకొన్న వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ కొనకొండ్ల శివరామిరెడ్డి జయరాం రెడ్డిని పలకరించి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం డాక్టర్ సూచించిన మేరకు తగు జాగ్రత్తలు తీసుకోని త్వరగా కోలుకోవాలని పార్టీ ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుందని ఎమ్మెల్సీ శివరాంరెడ్డి జయరాం రెడ్డికి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కనేకల్ మండల వైఎస్ఆర్సిపి నాయకులు హనుమాపురం తిమ్మప్ప చౌదరి, ఆర్కే బద్రీనాథ్, విజయ భాస్కర్ రెడ్డి, అబ్దుల్ రాఫ్, మారెప్ప, చిక్కన్న, చిన్న శర్మాస్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీ ఒకరి మృతి

ముదిగుబ్బ, మేజర్ న్యూస్. మండల పరిధిలోని నాగుల గుబ్బల సమీపాన సోమవారం సాయం కాలం రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ముదిగుబ్బకు చెందిన సుబ్రహ్మణ్యం (25) అనే యువకుడు మృతిచెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాల య్యాయి. ఎదురెదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాలు అదుపుతప్పి ఢీకొనడంతో ముదుపుకు చెందిన సుబ్రహ్మణ్యం అక్కడికక్కడే మృతి చెందగా దొరిగల్లు కు చెందిన నాగేంద్ర, ఎర్రప్పలు తీవ్ర గాయాల పాలయ్యారు. మృతుడు సుబ్రమణ్యం దొరిగల్లు సమీపాన
జే సిబి డ్రైవర్గా విధులు నిర్వహిస్తున్నట్లు తెలియ వచ్చింది.

## మృతదేహానికి అంత్యక్రియలు

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్:** ఖిద్మత్ ఎ ఖల్క్ చారిటబుల్‌బిట్రస్టు ఆధ్వర్యంలో పుట్టపర్తి పట్టణంలో చిత్రావతి రోడ్డులో రంగసాయి అపార్ట్మెంట్ సత్యసాయి భక్తురాలు చాలా కాలం నుండి నివాసం ఉంటూ ఉమ సేన్ 98 అనారోగ్యంతో మృతి చెందింది. అంత్యక్రియలు నిర్వహించడానికి బంధువులు, మగదిక్కు లేక పోవడంతో ఖిద్మత్‌బిఎబిఖల్క్‌బిచారిటబుల్‌బిట్రస్ట్ షామీర్ సమాచారం ఇవ్వడంతో వెంటనే స్పందించిన సభ్యులు అలీ, మెకానిక్ శిక్ష , మృత దేహాన్ని తీసుకొని వైకుంఠ రథం లో హిందూ సంప్రదాయం పరంగా కర్ణాటక నాగే పల్లి దగ్గర విద్యుత్ దహన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ యువకులు మృతదేహాల పాలిట ఆత్మబంధువులై ఎంతోమంది అంత్యక్రియను వారి వారి సాంప్రదాయాలతో నిర్వహిస్తున్నారు. దాంతో పుట్టపర్తి కొత్తచెరువు బుక్కపట్నం మండలాల ప్రజలు సంస్థ సభ్యులను అభినందించారు.



## శాస్త్రోక్తంగా సర్పరూప సుబ్రమణ్యేశ్వర నాగ ప్రతిష్ట

### నసనకోట ముత్యాలమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు..

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్:** అనంతపురం రెండవ రోడ్డు హెచ్ ఎల్ సి కాలనీ కెనాల్ వద్ద వెలిసిన శ్రీ నసనకోట ముత్యాలమ్మ దేవాలయంలో సర్పరూప శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి నాగ ప్రతిష్ట కార్యక్రమం కార్తీక మాసం రెండవ సోమవారాన్ని పురస్కరించుకుని వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య శాస్త్రక్తంగా చేశారు. బాలయ్య ధర్మకర్త, 50వ డివిజన్ కార్పొరేటర్ గురు శేఖర్ బాబు, మాజీ కార్పొరేటర్ గురు బిందుప్రియ ఆధ్వర్యంలో ఆలయ పూజారి గిరి ప్రసాద్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహా మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ గావించారు.

# పారిశుద్ధ్యం అస్తవ్యస్తం

### ప్రభుత్వ సర్వజనం ఆసుపత్రిలో ఇష్టానుసారమైన వ్యవహారం
### కనీస వసతులు లేకుండా పారిశుద్ధ్య నిర్వహణ
### కళ్ళు మూసుకున్న అధికారులు

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్,నవంబర్ 03:** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పారిశుద్ధ్య వ్యవహారం అస్తవ్యస్తంగా కొనసాగుతోంది. పర్యవేక్షించని అధికారుల నిర్లక్ష్య ధోరణితో ఇష్టానుసారమైన తమ వ్యవహారం కొనసాగుతోందని తీవ్రమైన విమర్శలు వెలువెత్తుతున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని అత్యవసర వైద్య విభాగంలో కనీసం చెత్తను తరలించే డస్ట్ బీన్ లో కనీసం కవర్ కూడా లేకుండా చెత్తను అందులోనే వేస్తూ తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో ఇటీవల నూతన కాంట్రాక్టర్ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వ్యవహారం అంతా అస్తవ్యస్తంగా కొనసాగుతోంది. కనీస బాధ్యతలను పూర్తిగా మరచిపోయి వారి అస్తవ్యస్త వ్యవహారానికి ఇక్కడి అధికార యంత్రాంగం అడుగులకు మడుగులు వత్తుతున్నారని తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గత కొన్ని రోజులుగా జరుగుతున్న ఈ వ్యవహారంతో కనీసం చర్యలు





చేపట్టకపోవడంతో పరిస్థితి పూర్తిగా చేయి దాటి పోయిందని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికార యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వచ్చే రోగులు అనేక అవస్థలు పడుతున్న ఆయా వార్డులలో తీవ్రమైన దుర్గంధం వెదజల్లుతోంది. ఇప్పటికైనా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



## గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ఆర్సిపి బీసీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు హలకూరు కాంతరాజు.

**మడకశిర మేజర్ న్యూస్:** నియోజకవర్గ పరిధిలోని అగ్రహారం గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు శ్రీరామ్ రెడ్డి నూతన గృహప్రవేశం తమ గ్రామంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ శుభ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి బీసీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు హలకూరు కాంతరాజు హాజరయ్యారు. తమ ఆహ్వానం మన్నించి ఈ శుభ కార్యక్రమానికి విచ్చేసిన నాయకులకు శ్రీరామ్ రెడ్డి శాలువాలు కప్పి సన్మానించారు. అనంతరం ఈ సందర్భంగా శ్రీరామ రెడ్డి కుటుంబ సభ్యులకు వారు నూతన గృహప్రవేశ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసిగిరి సర్పంచ్ డిఎల్ యంజార్ గౌడ్,గుడ్డదల్లి రాజు, రామకృష్ణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం

**పుట్లూరు,మేజర్ న్యూస్ :** పుట్లూరు మండలంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద దాతల సహాయంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద 107 వ సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు దాతలు తెలియజేశారు.అన్ని దానాలకన్న అన్నదానం చాలా గొప్పదని వారు తెలియజేశారు.పురాతనమైన గుడి అభివృద్ధి పనులు కూడా చేపడుతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ అసెంబ్లీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసుల రెడ్డి,దాతలు ఆర్ . ఓబులేసు,మూల వెంకటసుబ్బయ్య,గణపర్తి కొండయ్య తదితరులు పాల్గొన్నారు.





### ఎంపీటీసీ మహబూబ్ బీ ఆధ్వర్యంలో
# కోటి సంతకాల సేకరణ

**అనంతపురం, మేజర్ న్యూస్, నవంబర్ 03:** నగర శివారు లోని రుద్రంపేట పంచాయతీలో ఉన్న సైఫుల్లా కాలనీ లో ఎంపీటీసీ మహబూబ్ బీ, వైయస్సార్సీపి పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎంఎస్ఎస్ సాధిక్ నేతృత్వంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోని పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసేందుకు కుట్ర చేస్తుందని మండిపడ్డారు. రానున్న కాలంలో తగిన గుణపాఠం చెప్పేందుకు కోటి సంతకాల ప్రజా ఉద్యమాన్ని రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి, అనంతపురం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి ఆదేశాలతో పెద్ద ఎత్తున విజయవంతంగా నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు. కోటి సంతకాల కార్యక్రమం ఎంతో ఉత్సాహంగా ప్రజలు దండోపతండాలుగా వచ్చి విజయవంతం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం ప్రజా ఉద్యమంగా కొనసాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు %మీూ% . సాదిక్ వలి, కాజా, నాగరాజు, శిక్షావలి, షాషావలి, నాగమణి, ఆరిఫా, జయమ్మ, సిమ్మి పాల్గొన్నారు

## పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే జేసీ

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలోని ఏటిగడ్డ పాలెం కు చెందిన జేసీ అనుచరులు రోషన్న భార్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి సోమవారం వారి నివాసానికి వెళ్లి భౌతికయానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించి సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

